



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ప్రజాశీర్వాదమే మా బలం!

సమస్యలు, సవాళ్లు దాటుకుంటూ ముందుకి.. ఏడాది పాలనపై ఎక్స్‌లో సీఎం చంద్రబాబు 4



## మాటలకందని
# మహా విషాదం

ఇది మాటలకందని మహా విషాదం. గుజరాత్‌లో అత్యంత ఘోర విమాన ప్రమాదం జరిగింది. మృత్యు విహంగంగా మారిన విమానం వందల ప్రాణాలను బలితీసుకుంది. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం ఏఐ-171 టేకాఫ్ అయిన నిమిషాల్లోనే కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో సిబ్బంది, ప్రయాణికులు కలిపి 242 మంది ఉన్నారు. వీరిలో ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. విమానం జనావాసాలపై కూలడంతో మృతుల సంఖ్య తేలటం లేదు. ఒక మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై విమానంల కూలడంతో కొందరు వైద్యవిద్యార్థులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని సైతం మృతి చెందటం మరో విషాదం.

- గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం
- 241 మందికి పైగా మృత్యువాత
- ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది
- ప్రాణాలతో బయటపడ్డ ఒకే ఒక్కడు
- అదుపు తప్పి మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిన మృత్యు విహంగం
- కొందరు వైద్య విద్యార్థులు మృతి చెందారని సమాచారం
- మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టాటా గ్రూప్
- దుర్ఘటనలో గుజరాత్ మాజీ సీఎం రూపానీ మృతి
- ఘోర ప్రమాదంపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

5



## తీవ్ర దిగ్భ్రాంతికరం

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విచారం 4

# 67 లక్షలమంది విద్యార్థులకు ‘తల్లికి వందనం’



2

- ❑ గత ప్రభుత్వంకంటే 24.65 లక్షలమందికి అదనంగా..
- ❑ పథకం మొత్తానికయ్యే ఖర్చు రూ.10,091 కోట్లు
- ❑ ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వినియోగం
- ❑ కూటమి పాలన ఏడాదైన సందర్భంగా కీలక హామీ అమలు
- ❑ సుపరిపాలనలో మొదటి అడుగు వేశాం
- ❑ రౌడీ మూకతో పాదిలివెళ్లి జగన్ రౌడీయిజం చేశారు
- ❑ రాక్షసుల మాదిరి ఏపీ నాశనానికి కుట్రలు చేస్తున్నారు
- ❑ ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు
- ❑ నా మంచి తనమే ఇప్పటిదాకా చూశారు...
- ❑ అరాచకాలకు పాల్పడితే ఇక ఉపేక్షించేది లేదు
- ❑ మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

## జగన్ వైఖరిపై చంద్ర’నిప్పులు!

- ఇప్పటివరకూ మంచితనమే చూశారు..
- ఇకపై తప్పుడు వైఖరిని ఉపేక్షించను 4
- వైసీపీ తీరుపై మండిపడిన చంద్రబాబు

## నేడు ‘సుపరిపాలనలో తొలి అడుగు’

4 ఏడాది పాలనలో సాధించిన ప్రగతిపై ప్రభుత్వోత్సవం

## సీఎం నేటి విశాఖ టూర్ రద్దు 4

అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనతో కార్యక్రమాలు రద్దుకు నిర్ణయం

## చంద్రబాబు మాటిచ్చి.. ఇల్లు కట్టించారు

-కొత్తింట్లోకి వెళ్లిన నిరుపేద కుటుంబం 4

## విధ్వంసం నుంచి వికాసం వైపు..
# ప్రయాణానికి ఏడాది

- ◆ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్
- ◆ గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం
- ◆ దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం
- ◆ బాబు సూపర్ సిక్స్‌లో మరో హామీ ‘తల్లికి వందనం’ నిలబెట్టుకున్నాం
- ◆ ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ పథకం వర్తింపు
- ◆ సంక్షేమం, అభివృద్ధి జోడెడ్ల బండిపై కూటమి ప్రభుత్వ ప్రయాణం
- ◆ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత మాపై ఉంది
- ◆ ఏడాది పాలనపై విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

3



# 67 లక్షలమంది విద్యార్థులకు తల్లికి వందనం

- గత ప్రభుత్వంకంటే 24.65 లక్షలమందికి అదనంగా..
- పథకం మొత్తానికయ్యే ఖర్చు రూ.10,091 కోట్లు
- ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వినియోగం
- కూటమి పాలన ఏడాదైన సందర్భంగా కీలక హామీ అమలు
- సుపరిపాలనలో మొదటి అడుగు వేశాం
- రౌడీ ముసుగుతో పొదిలివెళ్లి జగన్ రౌడీయిజం చేశారు
- రాక్షసుల మాదిరి ఏపీ నాశనానికి కుట్రలు చేస్తున్నారు
- ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు
- నా మంచి తనమే ఇప్పటిదాకా చూశారు...
- అరాచకాలకు పాల్పడితే ఇక ఉపేక్షించేది లేదు
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): 'ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' అమలు చేస్తామని ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నాం. నేటితో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా హామీని అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీల్లో ఈ పథకం కీలకమైంది. 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,091 కోట్లు తల్లికి వందనం పథకం కింద ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెచ్చిస్తాం. తల్లికి వందనం పథకం.. అమ్మఒడి పథకానికి మధ్య చాలా వ్యత్యాసముంది. గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకు అమ్మఒడి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఇస్తోంది. అంటే గత ప్రభుత్వంకంటే 24,65,199 మందికి అదనంగా పథకం వర్తింపచేశాం. గత ప్రభుత్వం రూ.5,540 కోట్లు ఇవ్వగా... మేం రూ.8,745 కోట్లు జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా ఇస్తున్నాం' అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 1వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులను కూడా పరిగణలోకి తీసుకున్నామని, స్కూలు అడ్మిషన్లు కాగానే వారికి కూడా డబ్బులు వేస్తామని వివరించారు. తల్లిలేని పిల్లలుంటే తండ్రి, సంరక్షులకు, అనాథ పిల్లలుంటే జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామన్నారు. ప్రయివేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే 76 వేలమందికి కూడా పథకాన్ని వర్తింపజేస్తున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పారదర్శకత కోసం లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామన్నారు. సాంకేతిక సమస్యలతో ఎవరికైనా ఇబ్బంది కలిగితే దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈనెల 26వరకు సమయం ఇస్తున్నామని, 30న తుది జాబితా ప్రకటిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా గురువారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు.

## బలహీన వర్గాలకే అధిక లబ్ధి

67.27 లక్షలమంది విద్యార్థుల్లో 29.82 లక్షల మంది బీసీలు, 11.76 లక్షలమంది ఎస్సీలు, 4.26 లక్షలమంది ఎస్టీలు, 66.5 వేలమంది మైనార్టీలు, 8.44 లక్షలమంది ఈడబ్ల్యూసీ విద్యార్థులున్నారు. జనాభా సమతుల్యతలో భాగంగా ఇదొక ముందడుగు. ఒక కుటుంబంలో ఒక్క బిడ్డ ఉన్న విద్యార్థులు 18,55,760 మంది, ఇద్దరు బిడ్డలున్న విద్యార్థులు 29,10,644 మంది ఉన్నారు. ఒక కుటుంబంలో ముగ్గురు బిడ్డలున్న విద్యార్థులు 6,32,052మంది ఉన్నారు. నలుగురు పిల్లలున్న తల్లులు 80,212 మంది ఉన్నారు. దక్షిణ భారతదేశమంతా జనాభా తగ్గుతోంది. ఒకప్పుడు ఇద్దరు పిల్లలకంటే ఎక్కువమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించాం. ఇప్పుడు ఇద్దరు పిల్లలకంటే తక్కువుంటే పోటీకి అనర్హులుగా చేయాల్సి వస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

'అభివృద్ధి, సంక్షేమం ఎన్డీయేకు రెండు కళ్లలాంటివి. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి దాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తామని చెప్పాం. మాటల్లో చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపించాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని ఎలా బాగు చేస్తారని ఎంతోమంది అడిగారు. కష్టాలు వచ్చినప్పుడు కాడి పడేయడం కాదని అందరికీ స్పష్టంగా చెప్పాను' అని చంద్రబాబు గుర్తు చేశారు.

## ఈనెల 20న అన్నదాత సుఖీభవ

'అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏడాదిలో కేంద్రం ఇచ్చే ఆరు వేలతో కలిపి మూడు విడతల్లో మొత్తం రూ.20 వేలు ఖాతాల్లో వేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఈ పథకం కూడా ఈనెల 20న అమలు చేస్తాం. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చింది కేవలం రూ.7,500 మాత్రమే. వాళ్లకు మాకు వ్యత్యాసం రూ.6,500. దీపం పథకం కింద ఆడబిడ్డలకు ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో లక్షా 29వేల 178మందికి రూ.259 కోట్లు జమ చేశాం. గత ప్రభుత్వం లక్షా 9వేల 231 మందికి రూ.109 కోట్లే ఇచ్చింది. మన ప్రభుత్వం 19వేల 947మందికి అదనంగా ఇచ్చి రూ.150 కోట్లు ఎక్కువ ఖర్చు చేశాం. పింఛన్లు కింద గత పాలకులు ఏడాదికి రూ.21,631 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.34 వేల కోట్లు ఇచ్చింది. రూ.12,370 కోట్లు అధికంగా ఖర్చు చేస్తున్నాం. బటన్ నొక్కామని గొప్పలు చెప్పిన వారికి మేం అందించే సంక్షేమ కార్యక్రమాలు అర్థం కావాలి. వాలంటీర్లు లేకపోతే పింఛను ఎలా ఇస్తారని విమర్శించారు. ఒకటో తేదీనే గౌరవప్రదంగా ఇంటికెళ్లి పింఛను అందిస్తున్నాము. దేశంలో ఎక్కడైనా ఇంత పెద్దమొత్తంలో పింఛను ఇస్తున్నారా? ఇంత క్రమ శిక్షణగా అమలవుతోందా' అని చంద్రబాబు ప్రశ్నించారు.

## సుపరిపాలనలో మొదటి అడుగు

'గత ఐదేళ్లు రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారు. అభివృద్ధి జాడ లేదు. మద్య నిషేధం గురించి మాట్లాడేవారు ఆదాయాన్ని 25 ఏళ్లకు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. తహసీల్దార్ కార్యాలయాలు సైతం తాకట్టుపెట్టారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు లేవు. రిటైర్డ్ ఉద్యగులకు సరిగా పెన్షన్లు ఇవ్వలేదు. అవన్నీ మా ప్రభుత్వం పరిష్కరించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 204 అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల భోజనాలు అందించాం. 21 ఆలయాల్లో నిత్యాన్నదానానికి శ్రీకారం చుడుతున్నాం. 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలిస్తాం. ఇప్పటికే రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. వీటి ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. లోకేష్ చైర్మన్‌గా ఎంప్లాయిమెంట్ జనరేషన్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కార్యక్రమానికి వర్కవుట్ చేస్తున్నారు. నిరుద్యోగభృతి పథకం అమలుపైనా కసరత్తు చేస్తున్నాం. ఆడబిడ్డ నిధి పథకానికి పీ4కు లింక్ చేస్తాం. ఇబ్బందుల్ని అధిగమిస్తున్నాం. రోజులో ఒక గంటపాటైనా ఆర్థికశాఖపై సమీక్షిస్తున్నాను. పేదల్లో అత్యంత నిరుపేదలున్నారు. ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికం నిర్మూలిస్తాం. ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.





# విధ్వంసం నుంచి వికాసం వైపు..

# ప్రయాణానికి ఏడాది

- ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్
- గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం
- దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం
- బాబు సూపర్ సిక్స్‌లో మరో హామీ 'తల్లికి వందనం' నిలబెట్టుకున్నాం
- ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ పథకం వర్తింపు
- సంక్షేమం, అభివృద్ధి జోడెడ్ల బండిపై కూటమి ప్రభుత్వ ప్రయాణం
- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత మాపై ఉంది
- ఏడాది పాలనపై విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

ఉండవల్లి (చైతన్యరథం): సంక్షేమం, అభివృద్ధి అనే జోడెద్దుల బండిపై కూటమి ప్రభుత్వ ప్రయాణం కొనసాగుతోందని అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి పాలన ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఉండవల్లి నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తిచేసుకుంటున్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు పడింది. విధ్వంస పాలన నుంచి ఏకంగా వికాసం వైపు మన ప్రభుత్వం ప్రయాణం ప్రారంభించింది. కేంద్రంలో ప్రధానమంత్రి మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. ఉద్యోగాల విషయంలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను ప్రజా ప్రభుత్వం భర్తీ చేస్తోంది. డీఎస్సీని ఎట్టిపరిస్థితుల్లోనైనా ఆపాలని ప్రతిపక్ష పార్టీ సుమారు 24 కేసులు వేసింది. తాజాగా 24వ కేసు కూడా సుప్రీంకోర్టులో డిస్మిస్ అయింది. అవన్నీ తట్టుకుని డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.



### గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం

గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఈ సంవత్సరంలో తీసుకువచ్చాం. రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఇవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. డొమెస్టిక్ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో ఏపీ భారతదేశంలోనే నెంబర్ వన్‌గా ఉంది. 16శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఇందులో భాగంగా టీసీఎస్, ఎల్జీ, ఎన్టీపీసీ గ్రీన్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్, రిలయన్స్ రెన్యూ పవర్ లాంటి సంస్థలు ఈ రోజు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కనుకనే విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుకోగలిగాం. రైల్వేజోన్ సాధించాం. అంతేకాకుండా భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని మంత్రి లోకేష్ వివరించారు.

### దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం

ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. వృద్ధులకు రూ.వెయ్యి పెంచి రూ.4వేలు అందిస్తున్నాం. వికలాంగులకు రూ.3వేలు పెంచి రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి ప్రతినెలా రూ.15వేలు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా 203 అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం కూడా అమలుచేస్తున్నాం. దీపం పథకం ద్వారా ఇప్పటికే 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రజా ప్రభుత్వం తెలుగింటి ఆడపడుచులకు అందించింది, గ్యాస్ పథకంలో సవరణలు తీసుకువచ్చి సదరు నగదును మహిళల బ్యాంక్ అకౌంట్లకే నేరుగా బదిలీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### బాబు సూపర్ సిక్స్‌లో తల్లికి వందనం హామీ నిలబెట్టుకున్నాం

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం హామీ నిలబెట్టుకుంటున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలుచేస్తామని చెప్పాం. హామీ ఇచ్చిన విధంగా జీవో విడుదల చేశాం. నగదు తల్లుల అకౌంట్లలో జమవుతుంది. రూ.13వేలు తల్లుల అకౌంట్లలో పడతాయి. రూ.2వేలు పాఠశాలల్లో మెయింటెన్స్ గ్రాంట్ కింద ఖర్చు చేస్తాం, తల్లికి వందనం కింద దాదాపు 60శాతం కుటుంబాల్లో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉన్నారు. వారికి ఇద్దరుంటే రూ.26వేలు, ముగ్గురుంటే రూ.39వేలు వస్తాయి. వారి అకౌంట్లలోనే నగదు జమచేస్తాం. బాబు సూపర్ సిక్స్ లో మరొక హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని మంత్రి లోకేష్ చెప్పారు.

### సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లు

దేశంలో ఎవరూ చేయని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాప్రభుత్వం చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి అనేది ఈ ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటిది. మాకు ప్రజలు చాలా క్లియర్ మాండేట్ ఇచ్చారు. ఓ వైపు ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా చేస్తూ.. ప్రజలు ఏ ఆశతో కూటమికి 94శాతం సీట్లు ఇచ్చి గెలిపించారో ఆ ఆశలు నెరవేర్చే బాధ్యత తమపై ఉందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## సుపరిపాలనకు ఏడాది

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజాపాలన ప్రారంభమై ఏడాది నిండిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగుపడిందన్నారు. విధ్వంసం నుండి వికాసం వైపు ప్రయాణం మొదలైంది. ఇచ్చిన ప్రతి హామీ ఒక పద్ధతి ప్రకారం అమలు చేస్తున్నాం. అభివృద్ధి వికేంద్రీ కరణలో భాగంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి బాట పట్టిస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో చెయ్యలేని ఎన్నో పనులు ఏడాదిలోనే పూర్తి చేశాం. అన్ని పనులు ఏడాదిలోనే పూర్తి చేశామని కాలర్ ఎగరేయడం లేదు. చెయ్యాల్సింది ఎంతో ఉంది. నిర్దేశించుకున్న లక్ష్యం కోసం ప్రతినిత్యం శ్రమిస్తాం. ప్రజాసేవలో నిమగ్నమవుతాం. సుపరిపాలనకు సహకరించిన ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.

## క్రీడాభివృద్ధికి కట్టుబడిన ప్రభుత్వం

- రాజమహేంద్రవరంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం సకాలంలో పూర్తి
- శాప్ చైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే ఆదిరెడ్డికి మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర క్రీడాకారులకు ఇచ్చిన మాట ప్రకారం రాజమహేంద్రవరంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించిన శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. రూ.3.60 కోట్లతో ఈ స్టేడియం నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందనేందుకు ఈ స్టేడియం నిర్మాణమే నిదర్శనం. ఇండోర్ స్టేడియానికి గోదావరి పుష్కరాలు పేరును పెట్టడం సరికొత్త అధ్యాయం. గోదావరి పుష్కరాల ప్రాశస్త్యాన్ని క్రీడారంగంలో ఇనుమడింపజేయడం శుభపరిణామం. ఇందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నూతన క్రీడావిధానం ద్వారా ఇండోర్, అవుట్ డోర్ స్టేడియాల ఏర్పాటుతో రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## ఇది మహా విషాదం

**- డిప్యూటీ సీఎం పవన్**

అమరావతి(చైతన్యరథం): అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని తట్టుకోలేకపోతున్నామన్నారు. వైద్య కళాశాల వసతి భవనాలపై విమానం కూలడంతో ఈ ప్రమాదం ఒక మహా విషాదంగా మిగిలిందన్నారు ఈ దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు దేశం బాసటగా ఉండాలని పవన్ అన్నారు.




## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

అమరావతి(చైతన్యరథం): అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ఇండియాకు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విషాదకరమైన ప్రమాదానికి గురికావడం చాలా బాధాకరమన్నారు. దీంతో తీవ్ర విచారానికి గురయ్యానన్నారు. మృతుల కుటుంబాలకు హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ వినాశకరమైన ఘటనలో ప్రభావితమైన వారందరి కోసం ప్రార్థిస్తున్నాను. త్వరితగతిన రక్షణ, ఉపశమన చర్యలుచేపట్టాలని, ప్రమాద కారణంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని మంత్రి లోకేష్ కోరారు.



# ప్రజాశీర్వాదమే మా బలం!

- సమస్యలు, సవాళ్లు దాటుకుంటూ ముందుకి..
- ఏడాది పాలనపై ఎక్స్‌లో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకుందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తివంచన లేకుండా ప్రతిరోజూ పని చేస్తున్నామన్నారు. "అనేక సమస్యలు, ఆర్థిక సవాళ్లను దాటుకుంటూ ముందుకెళ్తున్నాం. ఏడాది కాలంలోనే పేదల సేవలో, పింఛన్లు, అన్న క్యాంటీన్లు, దీపం-2, తల్లికి వందనం, మత్స్యకార సేవలో.. లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తెచ్చాం. మెగా డీఎస్సీతో టీచర్ ఉద్యోగాలు ఇవ్వనున్నాం. పెట్టుబడుల తో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేశాం. 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నాం. ఈ నెలలోనే 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతులకు ఆర్థిక సాయం అందిస్తాం. ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే కార్యక్రమం చేపట్టాం. రాజధాని నిర్మాణం, పోలవరం పనులను మళ్లీ గాడిన పెట్టాం. రైల్వే జోన్ సాధించాం. స్టీల్ ప్లాంట్ను పరిరక్షించాం. మీ ఆశీ ర్వాద బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లు చేస్తామని ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను. ఏడాది పాలనను విజయ వంతం చేయడానికి సహకరిం చిన, పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్య వాదాలు తెలుపుతు న్నాను. సుపరి పాలనలో తొలి అడుగు ప్రజల్లో నమ్మకాన్ని, భరోసాను కలిగించింది.. మలి అడుగు మరింత సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# జగన్ వైఖరిపై చంద్ర'నిప్పులు!

- ఇప్పటివరకూ మంచితనమే చూశారు..
- ఇకపై తప్పుడు వైఖరిని ఉపేక్షించను
- వైసీపీ తీరుపై మండిపడిన చంద్రబాబు



మంగళగిరి (చైతన్య రథం): వైకాపా అధినేత జగన్ తీరుపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంత ధైర్యం ఉంటే తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శిస్తారని మండిపడ్డారు. ఉండవల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ప్రజా భద్రత, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది చాలక కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక రాక్షసుల మాదిరి రాష్ట్రంలో కుట్రలు చేస్తున్నారు. దేవతల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అన్నారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శిస్తారా.? పోదిలికి గూండాలను తీసుకెళ్లి మహిళలపై దాడి చేసి రౌడీయిజం చేస్తారా.? ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు. సమస్యలను అధిగమనించేందుకు మేము ప్రయత్నిస్తుంటే రాక్షసుల మాదిరి రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని, శాంతిభద్రతల సమస్య సృష్టించి ప్రజలకు ఇబ్బందులు కలిగించాలని రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. నేరాలు, ఘోరాలు చేసేవారికి అండగా ఉంటున్నారు. ఇలాంటి వారికి ప్రజలెందుకు మద్దతివ్వాలి. పొగాకు క్వింటాకు రూ.12 వేలు ధర ఇస్తున్నాం. బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారు. దేవతల రాజధాని అమరావతి వేశ్యల నగరమా? ఎంత కొవ్వెక్కితే ఇలాంటి మాటలు వస్తాయి.? అమరావతిపై చేసిన మురికి వ్యాఖ్యలను పక్కదారి పట్టించేందుకే పొదిలి వెళ్లి గొడవలు చేశారు. అక్కడ మహిళలపై రాళ్లదాడి చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. ప్రజల భద్రత విషయంలో రాజీపడను. రౌడీయిజం చేసి పెత్తనం చేయాలంటే ఆటలు సాగనివ్వను. ఇప్పటివరకూ నా మంచితనం చూశారు. ఇకపై ఉపేక్షించను' అని సీఎం చంద్రబాబు తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

# నేడు 'సుపరిపాలనలో తొలి అడుగు'

## ఏడాది పాలనలో సాధించిన ప్రగతిపై ప్రభుత్వోత్సవం

అమరావతి (చైతన్య రథం): అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం గురువారం సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి గురువారంనాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్' పేరిట రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ఉత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. గుంటూరు జిల్లా అమరావతిలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఏం సాధించింది? రాబోయే నాలుగేళ్లలో ఎలాంటి లక్ష్యాలు సాధించాలనుకుంటోంది? ఏ విజన్‌తో అడుగులు ముందుకు వేయనుందన్న అంశాలు ప్రజలకు వివరించేలా కార్యక్రమం రూపొందించారు. సుపరిపాలన, సమ్మిళిత వృద్ధికి పునరంకితమయ్యేలా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, స్వర్ణాంధ్ర విజన్ కార్యాచరణ ప్రణాళిక జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి సభ్యులు, సచివాలయంలోని కీలక అధికారులను ఆహ్వానించారు. ఇవాళ మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో కార్యక్రమం నేటికి వాయిదా పడింది.

### పేరులో మార్పుతో ఉత్తర్వులు జారీ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహించే సభకు 'సుపరిపాలన- తొలి అడుగు' పేరును రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. అంతకు ముందు సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ అనే టైటిల్‌ను ఖరారు చేయగా.. పేరులో మార్పులు చేసింది. ఈమేరకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రొటోకాల్ విభాగాన్ని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# తీవ్ర దిగ్భ్రాంతికరం

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాద ఘటన సమాచారం తెలుసు కుని ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. భారీగా ప్రాణ నష్టం సంభవించిన ఘటనపై విచారం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఈరోజు సాయంత్రం తల పెట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కార్య క్రమాన్ని శుక్రవారం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి గురువారంనాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ఉత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. గుంటూరు జిల్లా అమరావతిలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఏంసాధించింది? రాబోయే నాలుగేళ్లలో ఎలాంటి లక్ష్యాలు సాధించాలనుకుంటోంది? ఏ విజన్‌తో అడుగులు ముందుకు వేయనుందన్న అంశాలు ప్రజలకు వివరించేలా కార్యక్రమం రూపొందించారు. సుపరిపాలన, సమ్మిళిత వృద్ధికి పునరంకితమయ్యేలా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

# సీఎం నేటి విశాఖ టూర్ రద్దు

## అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనతో కార్యక్రమాలు రద్దుకు నిర్ణయం.

అమరావతి (చైతన్య రథం): విశాఖలో శుక్రవారం ఉదయం నిర్వహిస్తోన్న న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ రీజనల్ వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనాల్సి ఉంది.

అయితే అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో విశాఖ కార్యక్రమం రద్దయ్యింది. అలాగే ప్రమాదం కారణంగా రేపటికి వాయిదా పడిన 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం సైతం రద్దయ్యింది.

# విమాన ప్రమాదం మనసును కలిచివేసింది

## - నందమూరి బాలకృష్ణ

అమరావతి (చైతన్యరథం): గుజరాత్‌లో జరిగిన విమాన ప్రమాదం ఓ ఘోర దుర్ఘటన.. మాటలకందని విషాదమని అగ్రనటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం యావత్ జాతిని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ ఘోర ప్రమాదం లో భారతీయులతో పాటు విదేశీయులూ మరణించడం బాధాకరం. ప్రయాణికులతో పాటు సిబ్బంది..విమానం కూలినచోట మరికొందరు ప్రాణాలు కోల్పోవడం మనసును కలచివేస్తోంది. ఈ జాతీయ విపత్తులో ప్రతి ఒక్కరం కేంద్రానికి బాసటగా నిలుద్దామంటూ మృతుల కుటుంబాలకు బాలకృష్ణ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.

# చంద్రబాబు మాటిచ్చి.. ఇల్లు కట్టించారు

## - కొత్తింట్లోకి వెళ్లిన నిరుపేద కుటుంబం





తాడేపల్లి (చైతన్య రథం): సీఎం చంద్రబాబు ఓ నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించి ఇస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాకలో సీఎం చంద్రబాబు గత ఏడాది జులై 1న 'ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా స్థానిక సుగాలి కాలనీలో ఉన్న బాణావత్ పాములు నాయక్, సీతమ్మ నాయక్ దంపతుల ఇంటికి వెళ్లి తొలి పింఛన్లు అందజేసి.. యోగక్షేమాలను తెలుసుకున్నారు. పూరింట్లో ఉంటున్న తాము వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు సీఎం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వారి కష్టానికి చలించిన చంద్రబాబు ఇల్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. చెప్పినట్లుగానే ఏడాది తిరగక ముందే రూ.12 లక్షల వ్యయంతో డాబా నిర్మించి ఇచ్చారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.1.8 లక్షలు మంజూరు చేయగా.. మిగిలిన నగదును విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, తెదేపా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు సహకారంతో సమకూర్చి నిర్మాణం పూర్తి చేశారు. బుధవారం ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, కొల్లి శేషు, భాజపా నియోజకవర్గ ఇన్చార్జి పంచుమర్తి ప్రసాద్ సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం పాములు నాయక్ దంపతులు పూరి గుడిసె నుంచి కొత్త ఇంట్లోకి మారారు. 'సీఎం స్వయంగా మా కష్టం తెలుసుకుని ఇంటిని నిర్మించి ఇచ్చారు. ఆయనకు, మంత్రి లోకేశ్‌కు రుణపడి ఉంటాం' అని పాములు నాయక్ దంపతులు తెలిపారు.

# మాటలకందని మహా విషాదం

- గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం
- 241 మందికి పైగా మృతి
- ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది
- ప్రాణాలతో బయటపడ్డ ఒకే ఒక్కడు
- అదుపు తప్పి మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిన మృత్యు విహంగం
- కొందరు వైద్య విద్యార్థులు మృతి చెందారని సమాచారం
- మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టాటా గ్రూప్
- దుర్ఘటనలో గుజరాత్ మాజీ సీఎం రూపానీ మృతి
- ఘోర ప్రమాదంపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



అహ్మదాబాద్: గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. గురువారం అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి లండన్‌లోని గాట్విక్‌కు వెళు తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం ఏఐ-171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలి పోయింది. ఈ ప్రమాద ఘటనలో విమానంలో ఉన్న 230మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది లో ఒకరు మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. విమానంలో 11ఏ నెంబర్ సీట్లోని ప్రయాణికుడు రమేశ్ విశ్వాస్ సజీవంగా బయటపడ్డారు. ప్రయాణి కుల్లో 169మంది భారతీయులు, 53 మంది బ్రిటిష్ వారు, 1 కెనడియన్, 7 మంది పోర్చుగీస్ జాతీయులు ఉన్నారు. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సైతం మృతి చెందారు. ఈ విమానం బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పైకి దూసు కెళ్లి కూలిపోయింది. హాస్టల్‌లోని వైద్య విద్యార్థులు కొందరు ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వస్తున్నాయి. 50 మందికి పైగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అంది స్తున్నారు. ప్రయాణికుల సమాచారం కోసం 1800 5691 444 అనే ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు.

విమానం జనావాసాల్లో కూలడంతోఅక్కడా కొంత మంది చనిపోయి ఉంటారని మొత్తంగా ఎంతమంది చనిపోయారనేది చెప్పడం కష్టమేనని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. విమానం లో 11ఏ నెంబర్ సీట్లోని ప్రయాణికుడు రమేశ్ విశ్వాస్ సజీవంగా బయటపడినట్లు చెప్పారు.

అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ఎయిరిండియా యాజమాన్యమైన టాటా గ్రూప్ స్పందించింది. మరణించిన వ్యక్తుల కుటుంబాలకు పరిహారం ప్రకటించింది. కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియాగా అందించనున్నట్లు వెల్లడించింది. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా తామే భరిస్తామని తెలిపింది.

అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ వెళ్లేందుకు గురువారం మధ్యాహ్నం విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక సమస్య తలెత్తడంతో.. పైలట్లు మేడే కాల్ చేసి ఏటీసీకి సమాచారం అందిం చారు. తరువాత సెకన్ల వ్యవధిలోనే విమానం చెట్టును ఢీ కొట్టి ఓ భవనంపై కూలిపోయింది. దీంతో దట్టమైన నల్లటి పొగలు వ్యాపించాయి. సాంకేతిక సమస్య తలెత్తిన సమయానికి విమానం 825 అడుగుల ఎత్తున ఉన్నట్లు తెలుస్తోంది. ఫ్లయిట్



రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. క్రమంగా కిందికి కూలుతూ భవనాలను ఢీ కొట్టింది. సమాచా రం అందుకున్న విమానాశ్రయ సిబ్బంది హుటాహుటి న ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.

ప్రమాదం జరిగిన నిమిషాల్లో సహాయక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో పలువురిని సురక్షితంగా బయటకు తీశారు. విద్యార్థుల భోజనాలు చేస్తున్నప్పు డు ఈ ఘటన చోటు చేసుకోవడంతో మెస్‌లో ప్లేట్లు, ఆహారం చిందరవందరగా పడిన దృశ్యాలు వైరల్‌గా మరాయి. తొలుత మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొనగా వడోదర నుంచి మరో రెండు బృందాలను ఇక్కడికి తరలించారు. ప్రమాద స్థలి నుంచి అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి వరకు గ్రీన్ కారిడార్‌ను ఏర్పాటు చేశారు.

ఘటనా స్థలంలో సహాయక చర్యల్లో అగ్నిమాపక సిబ్బంది, ఇతర బృందాలు పూర్తి స్థాయిలో నిమగ్నమ య్యాయి. ప్రమాదం జరిగిన ఐదు నిమిషాల వ్యవధి లోనే పోలీసులు, ఇతర ఏజెన్సీలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడ్డ వాళ్లని హాస్పిటల్స్‌కు తర లించారు. కూలిన విమాన కెప్టెన్ సుమీత్ సభర్వా ల్‌కు 8,200గంటలకు పైగా విమానయాన అనుభ వం ఉంది. విమానంలో కో పైలట్‌గా ఉన్న క్లైవ్ కుందర్‌కు 1,100గంటలకు పైగా అనుభవం ఉంది.

మరోవైపు ఈ ప్రమాదం ఎలా జరిగింది.. సాంకేతిక సమస్య కారణంగా జరిగిందా.. ఏదైనా కుట్ర దాగుందా.. అనే కోణంలో దర్యాప్తు బృందాలు దర్యాప్తు ప్రారంభించాయి. మరోవైపు ప్రమాదంపై దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది.

కాగా, ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది మొదలు.. ప్రమాదానికి గురైన తీరుకు సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విమానం టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే కుప్పకూలిపోయినట్లుగా కొన్ని విజువల్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. 600 అడుగులపైగా ఎత్తుకు దూసుకెళ్లిన విమానం.. క్షణాల్లో జనావాసాలపై కుప్పకూలి పేలిపోవడం కొన్ని వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

## మాజీ సీఎం విజయ్ రూపానీ..

ఇంకోవైపు ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించారు. ఆయన కుమార్తె లండన్‌లో నివసిస్తుంది. ఈ నేపథ్యంలో ఆమె వద్దకు వెళ్లేందుకు ఆయన లండన్ ప్రయాణమయ్యారు. ఇక ఆయన భార్య అంజలి రూపానీ లండన్‌లో ఉన్నారు. ఆమెను తీసుకు వచ్చేందుకు ఆయన లండన్ పయనమైనట్లు విజయ్ రూపానీ కుటుంబ సభ్యులు వివరించారు.

సంఘటన సమాచారం అందుకున్న వెంటనే పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హుటాహుటిన సంఘటన స్థలికి బయల్దేరారు. అత్యవసర బృందాలు ఇప్పటికే అక్కడికి చేరుకున్నట్లు తెలిపారు. పూర్తి అప్రమత్తంగా ఉన్నామని, క్షేత్రస్థాయి పరిస్థితులను వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఎయిరిండియా - 171 విమాన ఘటనపై ఎయిరిండియా చైర్మన్ చంద్రశేఖరన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుంటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎప్పటికప్పుడు బాధిత కుటుంబాలకు సమాచారం అందించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

గుజరాత్లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందానని రాష్ట్రపతి ముర్ము ఆవేదన వెలిబుచ్చారు. ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఈ విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం అన్నారు. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని తెలిపారు. ప్రమాదంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు తెలియచేయాలని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు.



## విజయ్ రూపానీ మృతి బాధాకరం: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో సంభవించిన ప్రాణనష్టం మనందరినీ తీవ్ర దుఃఖంలో ముంచెత్తిందని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'ప్రియమైన వారిని పోగొట్టుకుని అనేకమంది హృదయాలు విలపిస్తున్నాయి. వారికి నా సంతాపం తెలియచేస్తూ.. అపారమైన దుఃఖాన్ని భరించే శక్తిని వారు పొందాలని ప్రార్థిస్తున్నాను. మనం కోల్పోయిన వారిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ జీ కూడా ఉన్నారు. ఆయన ప్రజలకు అంకితభావంతో సేవలు అందించిన మృదుభాషి, వినయపూర్వకమైన నాయకుడు. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆయనను అభిమానించే వారందరికీ నా హృదయపూర్వక సానుభూతి. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొన్నారు.

# సుపరిపాలనకు తొలి అడుగు పడి ఏడాది





- **టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు**
- **సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి పాలనపై నేతల హర్షం**
- **ప్రజారంజక పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు సాగాలని నేతల ఆకాంక్ష**

అమరావతి (చైతన్యరథం): రాక్షస పాలనను పాతి పెట్టి ప్రజారంజక, ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ కూటమి పాలనకు ప్రజలు కంకణం కట్టి ఏడాదైన సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేతలు గురువారం భారీ కేక్‌ను కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు.

### రాష్ట్రంలో ప్రజాపాలన: వర్ల రామయ్య

పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ..జగన్ రెడ్డి అరాచక, రాక్షస, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు స్వస్తి పలికి అప్పుడే సంసవత్సరం అయ్యిందా అనిపిస్తోందన్నారు. ప్రజా పాలకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టి ఏడాది అయినట్లే లేదు. రాష్ట్రంలో ప్రజారంజక, ప్రజాస్వామ్యయుత, రాజ్యాంగబద్ధమైన పాలన సాగుతోంది. నేడు కూటమి ప్రభుత్వంలో అరాచకాలకు, విధ్వంసాలకు తావులేదు, అవినీతికి రాక్షస పాలనకు తావులేదు. అన్నీ రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా నడుస్తున్నాయి. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలన్నీ తూచా తప్పకుండా పాటిస్తున్నారు. తల్లికి వందనం పేరుతో చదువుకునే ప్రతి బిడ్డకు రూ. 15 వేలు బ్యాంకుల్లో జమ చేస్తున్నారు. జగన్ రెడ్డి, ఆయన పార్టీ నేతలు మహిళలను అగౌరపరుస్తుంటే, అవహేళన చేస్తుంటే, అసభ్యకరంగా మాట్లాడుతుంటే కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనంతో అమ్మలను, మహిళా మూర్తులను టీడీపీ, కూటమి పార్టీలు ప్రభుత్వం గౌరవిస్తున్నాయి. గత ఐతేళ్లు జగన్ రెడ్డి నిరుద్యోగులను మోసం చేస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మెగా డీఎస్సీపై మా అధినేత సంతకం చేశారు. అనుకున్నట్లే నేడు 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాలను నోటిఫికేషన్ ఇచ్చారు. మరో నెల రోజుల్లో వారికి ఉద్యోగాలు రాబోతున్నాయి. భారత దేశంలో ఎక్కడా కూడా రూ.4వేల పింఛన్ లేదు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మాత్రమే అందిస్తోంది. పింఛన్ దారులకు భరోసాగా నిలుస్తుంది. ఆర్టికల్ 19 భావ ప్రకటనా స్వేచ్ఛను గత ప్రభుత్వం తుంగలో తొక్కింది. నేడు ప్రజలు రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. నాడు వైసీపీ పాలనలో గుంటూరు జిల్లా ఆత్మకూరులో దళిత వర్గాలను గ్రామం నుండి తరిమికొడితే వారికి అండగా ఉండేదుకు మా నాయకుడు చంద్రబాబు నాయుడు వెళ్తుంటే అడ్డుకోవడం ప్రజాస్వామ్యమా జగన్ రెడ్డీ? అది ప్రజాస్వామ్యం ఎంతమాత్రం కాదు. తాజాగా జగన్ రెడ్డి పొదిలి వెళ్లి నానా హంగామా చేసినా మేము ఆటంకాలు సృష్టించలేదు. నీ ఇంటి గేట్లకు తాళ్లు కట్టలేదు.. మీకు స్వేచ్ఛను ఇచ్చాం.. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం. నేడు ప్రజాస్వామ్య పాలనలో, మా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని వర్ల రామయ్య అన్నారు.

### ప్రజారంజక పాలన: పంచుమర్తి


శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ..నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడి, ప్రజలు గెలిచారంటే.. అందులో మన అధినేత నారా చంద్రబాబు నాయుడు కృషి మరువలేనిదన్నారు. నాడు చంద్రబాబు 72 శాతం పోలవరం పనులు పూర్తి చేస్తే... దాన్ని ముందుకు తీసుకెళ్లకపోగా ప్రాజెక్ట్‌ను జగన్ రెడ్డి సర్వ నాశనం చేశాడు. అమరావతికి మద్దతు తెలిపి అధికారం చేజిక్కిన వెంటనే మూడు ముక్కలాటతో అమరావతిపై విషం చిమ్మాడు.. అక్కడి ప్రజలు చనిపోయే పరిస్థితి తీసుకు వచ్చాడు. అరాచక పాలనను తరిమి కొట్టి ప్రజలు ప్రజా పాలనకు మద్దతు ఇవ్వడంతో నేడు కూటమి పాలనలో చంద్రబాబు నాయుడు మళ్లీ దాన్ని గాడిలో పెట్టారు. నవరత్నాల పేరుతో ఉత్తుత్తి బటన్‌లు నొక్కి మోసం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి. పది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన దుర్మార్గ, నీచమైన వ్యక్తి జగన్ రెడ్డి. ఇంత సంక్షోభంలో కూడా తన రాజకీయం అనుభవంతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ.. సూపర్ సిక్స్ హామీలను అమలను చేస్తున్న నేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా మనకు ఉండటం మన రాష్ట్ర అదృష్టం. బడుగు బలహీన వర్గాలను భయభ్రాంతులకు గురిచేయడం, వారిపై దాడులు చేయడం.. వారి రిజర్వేషన్లను తగ్గించడం, బడుగు బలహీన వర్గాల వారి భూములను కబ్జా చేయడం, బలహీన వర్గాల కుటుంబాలను నాశనం చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జగన్ రెడ్డే. నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక.. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పేదలు ప్రశాంతంగా జీవిస్తున్నారు. గత ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ కూడా దిక్కులేకుండా చేసి నిరుద్యోగులను మోసం చేశారు. నేడు 16 వేలకు పైగా ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన మంత్రి లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా. ఎక్కడ చూసినా విధ్వంసం, అరాచకం నుండి నేడు స్థిమితమైన ప్రజారంజక పాలనను తీసుకు వచ్చిన సంవత్సర కాల కూటమి పాలనను ఘనంగా ప్రజలందరూ జరుపుకోవాలని అనురాధ పిలుపు ఇచ్చారు.

### వ్యవస్థలను గాడిలో పెడుతూ..: అశోక్‌బాబు

మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ గత పాలకులు వ్యవస్థలన్నింటినీ సర్వ నాశనం చేశారన్నారు. అటువంటి వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెట్టుకుంటూ వెళ్తున్నాం.. ఒక రకంగా చెప్పాలంటే రోడ్లకు గుంతలు ఎలా పూడ్చామో..అలా ఆర్థిక, పరిపాలనా వ్యవస్థతో పాటు.. నేరస్థులు, అవినీతిపరులపై పద్ధతి ప్రకారం చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటూ అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నాం. గత అరాచక పాలకుల చేతిలో గాయపడిన ఏపీకి అండగా కేంద్రం నిలబడటంతో.. నేడు పోలవరం, అమరావతి పనులు ఊపందుకున్నాయి. అవినీతి, అరాచకం తగ్గాయి. ప్రజలు ప్రశాంతంగా వారి కార్యక్రమాలు చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో తాజాగా తల్లికి వందనం ఇవ్వబోతున్నాం.

దాదాపు 60 లక్షల మంది పిల్లలకు లబ్ధి చేకూరుతుంది. ఇప్పటికే దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. త్వరలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించబోతున్నాం. అన్నదాతలకు భరోసా నిధులు వేయబోతున్నాం. కూటమి ప్రభుత్వం నినాదమే.. డెవలప్‌మెంట్, ఎంపవర్ మెంట్, ఎంప్లాయ్‌మెంట్. ఈ మూడింటిని ప్రధాన అంశాలుగా పెట్టుకొని ముందుకు వెళ్తున్నాం, పోలవరం పూర్తి చేసి, రాజధాని నిర్మాణంతో పాటు.. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి.. రానున్న రోజుల్లో ఇంకా మంచి సుపరిపాలనే లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సుపరిపాలనకు సహకరిస్తున్న ప్రజలకు అశోక్‌బాబు ధన్యవాదాలు తెలియజేశారు.

కేక్ కటింగ్ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్‌లు పిల్లి మాణిక్యరావు, సీఆర్ రాజన్, టీడీపీ నాయకులు రమణ, బుచ్చిరాంప్రసాద్, ఈటె స్వామిదాసు, నజీర్, కోడూరి అఖిల్, బొద్దులూరి వెంకటేశ్వర్లు, ఎం. సత్యవాణి, కోనేరు దుర్గాదేవి, ఎస్పీ సాహెబ్, చప్పిడి రాజశేఖర్, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.








## చెత్త రహిత బందరు నా స్వప్నం



- చెత్త నుండి సంపద సృష్టించేలా ప్రణాళికలు
- డంపింగ్ యార్డులో చెత్త కాంపాక్ట్ వాహనాల ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం(చైతన్యరథం): చెత్త రహిత బందరుని సాకారంచేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని డంపింగ్‌యార్డు వద్ద ఏర్పాటుచేసిన చెత్త కాంపాక్ట్ వాహనాలను ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణతో కలిసి గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బందరు వచ్చినపుడు ఇక్కడి చెత్త, డంపింగ్ యార్డు సమస్యను స్వయంగా చూశారన్నారు. ఈ సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా రూ.3.75కోట్లతో తరుణి అసోసి యేట్స్ ద్వారా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. తడి చెత్త, పొడిచెత్తను వేరు చేయడంతోపాటుగా ఇనుము తదితర ఖనిజాలను కూడా వేరు చేస్తారు. అక్టోబర్ 2 నాటికి ఈ ప్రాంతం మొత్తాన్ని పార్కుగా మార్చాలని ముఖ్యమంత్రి సూచించారు. వారి ఆదేశాలను పకడ్బందీగా పాటించడంతోపాటుగా,ఆప్రాంతంలో పార్కు ఏర్పాటుచేస్తాం. ఈ విషయంలో స్థానిక అధికారులు కూడా సహకరించాలి. మచిలీపట్నంలో ప్రతి రోజు సుమారు 80-90 టన్నుల చెత్తవస్తోంది. రూ.3.30కోట్ల విలువైన మూడు కాంపాక్టర్లు ఏర్పాటుచేశాం. వాటితో చెత్త మొత్తాన్ని తరలించబోతున్నాం. స్థానికంగా చెత్తనుండి విద్యుత్ తయారీకి ప్లాంట్‌ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. గత పాలకులు మున్సిపాలిటీని నిర్లక్ష్యం చేయడం కారణంగానే ఇప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బియ్యం దొంగిలించి, ఇళ్ల పట్టాల్లో స్కాములకు పాల్పడిన వైసీపీ నాయకులు ఇప్పుడు దొంగ నాటకాలు ఆడుతున్నారు. తప్పు చేసినట్లు ఒప్పుకుని మళ్లీ తప్పు చేయలేదు అంటున్నారు. తప్పు చేయకుంటే పారిపోవాల్సిన అవసరం ఏమిటి? అధికారుల్ని బెదిరించి బలవంతంగా సంతకాలు చేయించి.. కాకమకమ కథలు చెబితే ప్రజలు నమ్మరని మంత్రి రవీంద్ర అన్నారు.

## ప్రజాస్వామ్య పాలన ఉండబట్టే జగన్ స్వేచ్ఛగా రోడ్లమీద తిరుగుతున్నారు

- పోలీసులపై జగన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మండిపాటు
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా టీడీపీ శ్రేణుల సంబరాలు
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న మంత్రి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



సింగరాయకొండ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ పట్టణంలోని పాకల రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ లో గురువారం కూటమినేతల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ విజయోత్సవ ర్యాలీకి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగుతోంది కాబట్టే జగన్ రెడ్డి స్వేచ్ఛగా రోడ్లపై తిరుగుతున్నాడనే విషయాన్ని వైసీపీ నాయకులు తెలుసుకోవాలన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు వస్తే ఆయనపై రాళ్లు వేయించి, దళిత మాజీ మంత్రిని చొక్కా విప్పించి రోడ్లపై విన్యాసం చేయించిన నీచ చరిత్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కానీ, నియోజకవర్గంలో కానీ తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ చేసింది శూన్యమన్నారు. జగన్ రెడ్డి ముఠాకు విధ్వంసం, వినాశనం తప్ప అభివృద్ధి అంటే ఏంటో తెలియదని ఎద్దేవా చేశారు.

నవరత్నాల పేరుతో జగన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని నాశనం చేశారని మండిపడ్డారు. జగన్మోహన్‌రెడ్డి యాత్రలకు బందోబస్తు కల్పిస్తూ సెల్యూట్‌లు కొడుతున్న పోలీసులపై ఆయన చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జగన్‌కి రక్షణ కల్పిస్తున్న పోలీసుల తలలు పగలగొట్టిన వైసీపీ నాయకుల తరఫున జగన్మోహన్ రెడ్డి పోలీసులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని మంత్రి డోలా డిమాండ్ చేశారు.

# ప్రజలకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యానికి ఊపిరి

- రాష్ట్రాభివృద్ధి దిశగా ఏడాదిలో అనేక సంస్కరణలు
- అభివృద్ధి, సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం
- ప్రజల సహకారంతో దిగ్విజయంగా కూటమికి ఏడాది
- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



విజయవాడ(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలం నుంచి రాష్ట్రంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం నడుస్తున్నాయని, ప్రభుత్వానికి ప్రజల సహకారం లేకుంటే ఇది సాధ్యపడేదికాదని శాప్‌ఛైర్మన్ అనిమిని రవినాయుడు వ్యాఖ్యానించారు. కూటమి సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా శాప్‌ఛైర్మన్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఐజీఎంసీ స్టేడియంలో గురువారం నిర్వహించిన సుపరిపాలన-స్వర్ణాంధ్రవేడుకల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఏడాది కాలంగా ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను ఈ ఒక్క సంవత్సరంలోనే సమర్థవంతంగా పునఃప్రారంభించడంతోపాటు రాష్ట్రాభివృద్ధి దిశగా అనేక సంస్కరణలను తీసుకొచ్చామన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు ఒకపక్క రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తూనే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు.

### హామీల అమలు కూటమితో సాధ్యం..

పేదల ఆకలి తీర్చే అన్నక్యాంటీన్లను ఐదేళ్లపాటు జగన్‌రెడ్డి ప్రభుత్వం నిలిపివేసిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వాటిని పునఃప్రారంభించారన్నారు. పోలవరం ప్రాజెక్టును జగన్ భ్రష్టు పట్టించారని దాన్ని కూడా 2027నాటికి పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు పనులను వేగవంతం చేశారన్నారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని భ్రష్టు పట్టించి రాష్ట్ర ప్రతిష్టను జగన్‌రెడ్డి ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. ఇటీవల కాలంలో ప్రధాని నరేంద్రమోదీ చేతులు మీదుగా రూ.50 వేల కోట్లతో రాజధాని నిర్మాణం పనులను పున: ప్రారంభించామన్నారు. కూటమి సర్కారులో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా శరవేగంగా ముందుకెళ్తున్నాయన్నారు. తల్లికి వందనం కింద తల్లుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్‌లో భాగమైన పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. అలాగే మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీని ప్రకటించడంతో పాటు పరీక్షలు నిర్వహించామని, ఆగస్టు నాటికి నియామకాలు జరుగుతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్నేళ్లుగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను కూడా కూటమి ప్రభుత్వం పూర్తిచేసిందన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లను అందజేస్తున్నామని, మహిళల కోరిక మేరకు వాటికి సంబంధించిన నగదును వారి ఖాతాల్లోకి జమచేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి విడతల వారీగా పింఛన్‌ను పెంచడానికి ఆపసోపాలు పడ్డారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రూ.1000 పెంచి రూ.4వేల పింఛన్‌ను అందజేసిందన్నారు. మరో 79వేల మందికి నూతన పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆగస్టు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామన్నారు. జగన్ హయాంలో పారిపోయిన పరిశ్రమలన్నింటినీ మళ్లీ రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రవినాయుడు చెప్పారు.

### క్రీడాభివృద్ధికి పెద్దపీట..

2022-23 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం క్రీడాకారులకు చెల్లించకుండా నిలిపివేసిన రూ.8.72కోట్ల ఆర్థిక ప్రోత్సాహకాలను కూటమి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇటీవల మెడల్స్ సాధించివారికి కూడా ఆగస్ట్ 29నాటికి క్రీడాకారులందరికీ బకాయిలు లేకుండా చెల్లించేందుకు స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తుందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో స్పోర్ట్స్ పాలసీ లేకపోవడంతో క్రీడాకారులు ఇబ్బంది పడ్డారకి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన అనతికాలంలోనే దేశంలో అత్యుత్తమ స్పోర్ట్స్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోందన్నారు. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించినవారికి రూ.7 కోట్లు, బ్రాంజ్, సిల్వర్ మెడల్స్ సాధించినవారికి రూ.3 కోట్లు ఇచ్చేలా పాలసీని అమలు చేస్తున్న ఘనత కూటమికి దక్కుతుందన్నారు. ఏషియన్, ఎఫ్రాన్, ఖేలో ఇండియా, నేషనల్స్ పోటీల్లో సైతం పాల్గొనే క్రీడాకారులకు కూడా రూ.3లక్షలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. నాలుగు దశాబ్ధాలుగా పరీక్ష లేకుండా స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని క్రీడాకారుల కంటున్న కలను కూటమి సర్కార్ సాకారం చేసిందన్నారు. దేశ గౌరవాన్ని పెంపొందించే క్రీడాకారులకు గౌరవాన్ని పెంచాలనే లక్ష్యంతో రాష్ట్రంలో ఏ నోటిఫికేషన్ విడుదలైన 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్‌తో పరీక్ష లేకుండా ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇటీవల ప్రకటించిన డీఎస్సీలో క్రీడాకారులకు 421 పోస్టులను ఇవ్వనున్నామన్నారు. క్రీడాకారులకు ఒకపక్క ఆర్థిక ప్రోత్సాహకాలు, మరోపక్క ఉద్యోగవకాశాలు కల్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన క్రీడావికాస కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని, 31 కేవీకేలకు సంబంధించి ఇప్పటికే 11 కేవీకేలను పూర్తి చేశామన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. రూ.30కోట్లతో అభివృద్ధి చేసేందుకు స్పోర్ట్స్ అథారిటీ సిద్ధంగా ఉందన్నారు. అమరావతి వేదికగా స్పోర్ట్స్ క్యాపిటల్‌ను ఏర్పాటు చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు ఇబ్రహీంపట్నంలో రెండు వేల ఎకరాలకు పైగా స్థలాలను గుర్తిస్తున్నారన్నారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో అత్యుత్తమ క్రీడాసదుపాయాలను కల్పించేందుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. క్రీడలకు విద్యాశాఖామంత్రి లోకేష్ సహకారం పూర్తిగా ఉందన్నారు. పాఠశాలల్లో క్రీడాసామగ్రిని కొనుగోలు చేసేందుకు ఒక్కో స్కూల్‌కు రూ.30వేలు కేటాయిస్తూ రాష్ట్రవ్యాప్తంగా రూ.48 కోట్లకు టెండర్లను కూడా పిలిచామని రవినాయుడు తెలిపారు.

### జగన్ వికృత చేష్టలకు అడ్డుఅదుపూ లేదు..

అధికారం లేకపోవడంతో సైకో జగన్‌రెడ్డి ఉన్మాదిలా మారిపోతున్నాడని, అతని పక్కనున్న వాళ్లు కూడా అదే విధంగా తయారవుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసిన ఓటర్లను వెన్నుపోటుదారులుగా జగన్ చిత్రీకరిస్తున్నారని ధ్వజమెత్తారు. మీకు ఓటు వేస్తే ప్రజాస్వామ్యం, కూటమికి ఓటు వేస్తే వెన్నుపోటు దినమా అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశానికి ఉగ్రవాదులు ఎంత ప్రమాదమో, మన రాష్ట్రానికి వైసీపీ కూడా అంతకన్నా ప్రమాదమని దుయ్యబట్టారు. రాష్ట్రంలో వైసీపీ ఉంటే రాష్ట్రం సర్వనాశనమవుతుందని, కూకటివేళ్లతో పెకలించి బంగాళాఖాతంలో కలిపేయాలన్నారు. వైసీపీ ఉంటే రాష్ట్రంలో అన్యాయాలు, అకృత్యాలు, అరాచకాలు, విధ్వంసాలే జరుగుతాయన్నారు. జగన్ హయాంలో చంద్రబాబునాయుడుని ఎన్ని ఇబ్బందులు పెట్టావో గుర్తు లేదా జగన్ అంటూ ప్రశ్నించారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవడం వల్లే నువ్వు ఈరోజు రోడ్లపై తిరుగుతున్నావంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ నేతలతో మహిళలను నీచంగా మాట్లాడిస్తూ వ్యక్తిగత దూషణలకు దిగుతున్న నీచమైన వ్యకిత్వం నీదికాదా అంటూ ప్రశ్నించారు. సొంత చెల్లిని, తల్లిని అవమానించిన జగన్‌కు రాష్ట్రంలోని మహిళలంటే ఎందుకు గౌరవం ఉంటుందన్నారు. రాష్ట్రంలో మహిళలను అవమానించినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా శిక్ష తప్పదని హెచ్చరించారు. ఆడుదాం ఆంధ్రా కింద అవినీతికి పాల్పడిన ప్రతీఒక్కరిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. అలాగే రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌కు రవినాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఎన్టీఆర్ భావజాలం, సిద్ధాంతాలు నేటికీ నిత్యనూతనం

- ఎప్పటికీ అనుసరణీయం
- ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్
- బ్రిస్బేన్‌లో ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు



బ్రిస్బేన్: ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ నగరంలో ఎన్నారై టిడిపీ, స్థానిక తెలుగు సంఘాల ఉమ్మడి ఆధ్వర్యంలో 'ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం, తెలుగుదేశం మినీ మహానాడు, సిబిఎన్ 75వ జన్మదినం' వేడుకలు గురువారం కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగుదేశం పార్టీ అభిమానులతో పాటు ఇండియా నుండి సినీ నటుడు నారా రోహిత్, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, టీడీపీ బోర్డు సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి, అశ్విన్ అట్లూరి హాజరుకాగా, ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్ పాల్గొన్నారు.

తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడుపై ఇటీవల వెలువడిన పుస్తకాల ఆవిష్కరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రత్యేక అతిథి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తన రాజకీయ ప్రస్థానంలో వివిధ సందర్భాలలో అన్న ఎన్టీఆర్‌తో మాట్లాడిన సంఘటనలను చెబుతూ ఎన్టీఆర్ వ్యక్తిత్వంలోని గొప్పదనం తెలియజేశారు.

నన్నూరి నర్సిరెడ్డి తనదైన శైలిలో అనర్గళంగా ఎన్టీఆర్, చంద్రబాబు గురించి ప్రస్తావించారు. అనంతరం అశ్విన్ అట్లూరి, నారా రోహిత్ ప్రసంగించారు.

చివరిగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్ మాట్లాడుతూ 2023లో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా తాము ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల్లోనే కాక ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు వున్న ప్రతిచోట ఎన్.టి. రామారావుకు సంబంధించిన పలు కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవితానికి సంబంధించిన పలు గ్రంథాలను వెలువరిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను తొలుత విజయవాడలో, ఆ తర్వాత హైదరాబాద్ లో సినీ, రాజకీయ ప్రముఖుల సమక్షంలో ఎంతో ఘనంగా నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తాము చేస్తున్న ఈ కార్యక్రమాలకు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ, తెలుగుదేశం నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు సహకరిస్తున్నట్లు జనార్ధన్ తెలిపారు.

గత ఏడాది కాలంగా ఎన్టీఆర్ 75 ఏళ్ల సినీరంగ ప్రస్థానాన్ని పురస్కరించుకొని 'ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని' నిర్వహిస్తున్నామని, అయితే గల్ఫ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలోని వివిధ నగరాలలో వున్న ఎన్నారై తెలుగుదేశం విభాగాలు, అక్కడున్న తెలుగు సంఘాలు... ఈ ఉత్సవాల్ని తమ వద్ద కూడా నిర్వహించాలని ఆహ్వానించడంతో వారందరితో కలిసి ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఈ బృహత్తర కార్యక్రమాల్ని నిర్వహిస్తోందని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్.టి. రామారావు అభిమానుల్ని అనుసంధానం చేయడం లక్ష్యంగా 'గ్లోబల్ నెట్ వర్క్'ను ఏర్పాటు చేశామని, అందుకు అనుగుణంగానే తమ కమిటీని ఇక నుంచి 'ఎన్టీఆర్ లిటరేచర్ అండ్ గ్లోబల్ నెట్ వర్క్ కమిటీ'గా మార్పు చేసినట్లు తెలిపారు.

ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవితంలో తెలుసుకోవాల్సిన విశేషాలు అనేకం ఉన్నాయని, నిజానికి 137ఏళ్ల ప్రపంచ సినీ చరిత్రలోనే ఏ భాష లోనూ ఏ హీరో కూడా నటించనన్ని వైవిధ్యభరితమైన పాత్రలు పోషించడం ఒక్క ఎన్టీఆర్‌కు మాత్రమే సాధ్యపడిందన్నారు. సాంఘిక, పౌరాణిక, జానపద, విప్లవ పాత్రలను, నాయక, ప్రతినాయక పాత్రలను చివరకు కౌబాయ్ పాత్రలను కూడా ఎన్టీఆర్ పోషించారని, నటనతోపాటు దర్శకత్వం, నిర్మాణ బాధ్యతలు ఏకకాలంలో చేపట్టిన ఘనత ఒక్క ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. సమాజంలో ఇతిహాసాల్లో ఉండే పాత్రలన్నింటినీ ఎన్టీఆర్ పోషించారన్నారు.

ఇక, రాజకీయ జీవితానికి సంబంధించి ఎన్టీఆర్‌ది దేశచరిత్రలో ఓ ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోతుందన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి రావడం, పార్టీలోకి యువత, మహిళలు, విద్యాధికుల్ని, బడుగుబలహీన వర్గాలను ఆహ్వానించి ప్రోత్సహించడం అంతకు ముందెప్పుడూ లేదన్నారు. ఎన్టీఆర్ 42 ఏళ్లక్రితమే పేదలకు కిలో 2 రూపాయల బియ్యం ద్వారా ఆహారభద్రత కల్పించారని, నేడు యావత్ ప్రపంచం ఫుడ్ సెక్యూరిటీ గురించి మాట్లాడుతున్నారని గుర్తు చేశారు.

పక్కా గృహాలు కట్టడం ఎన్టీఆర్ తోనే మొదలైందని, మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, మైనార్టీలకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు, వృద్ధులకు, వితంతువులకు సామాజిక పెన్షన్లు మొదలైన పథకాలన్నింటికీ ఎన్టీఆరే శ్రీకారం చుట్టారని, అంతకు ముందు దేశంలోనే లేదన్నారు. ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబునాయుడు పయనిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తున్నారన్నారు. అమరావతి, పోలవరం, బనకచర్ల వంటి ప్రాజెక్టులను వేగంగా అమలు చేయనున్నారని, వాటితోపాటు రూ.4 వేల పెన్షన్, తల్లికి వందనం, తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు.

2024 ఎన్నికల ముందు ఎన్నారైలు సొంత రాష్ట్రానికొచ్చి తమ శ్రమ, ధనం ఖర్చు చేసి తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి విజయానికి కృషిచేశారని, భవిష్యత్ లో కూడా ఇటువంటి సహకారం అందించాలన్నారు.

ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవితానికి సంబంధించి మరుగునపడిన అంశాలు ఇంకా అనేకం ఉన్నాయని వాటన్నింటినీ వెలుగులోకి తేవడానికి తమ కమిటీ కృషిచేస్తోందని... మహోన్నతమైన ఎన్టీఆర్ వ్యక్తిత్వాన్ని, ఆయన తెలుగు ప్రజలకు చేసిన సేవలను భావితరాలకు తెలియజేయడమే తను కమిటీ లక్ష్యమని టీడీ జనార్ధన్ పేర్కొన్నారు.

## విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు

**- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్ విమాన ప్రమాదం మహా విషాదమని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విజయవాడ నుంచి హుటాహుటిన బయల్దేరి అహ్మదాబాద్ వెళ్లిన ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదం గురించి ఆరా తీశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే నేను విజయవాడ నుంచి నేరుగా బయల్దేరి వచ్చాను. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

## మృత్యుంజయుడు!



అహ్మదాబాద్:విమాన ప్రమాదం నుంచి ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడినట్టు అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. విమానంలో 11ఏ నెంబర్ సీట్లోని ప్రయాణికుడు రమేశ్ విశ్వాస్ సజీవంగా బయటపడినట్లు చెప్పారు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్టు వెల్లడించారు. తొలుత ఈ విమానంలో ప్రయాణిస్తున్న అందరూ ప్రాణాలు కోల్పోయారని వార్తలు వచ్చాయి. అయితే ఒక్క వ్యక్తి మాత్రం అంత పెద్ద దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. ఆ వ్యక్తి పేరు విశ్వాస్ కుమార్ రమేష్. భారత సంతతికి చెందిన ఇతడికి బ్రిటన్ పౌరసత్వం ఉంది. భారత్‌లో ఉంటున్న తన కుటుంబ సభ్యులను కలిసేందుకు అతడు ఇటీవల ఇక్కడికి వచ్చాడు. తిరిగి లండన్ వెళ్లేందుకు ఎయిరిండియా విమానం ఎక్కాడు. అతడు తన సోదరుడితో కలిసి ప్రయాణిస్తున్నాడు. ఆ సోదరుడి ఆచూకీ మాత్రం ఇప్పటివరకు లభ్యం కాలేదు. హాస్పిటల్‌లో చికిత్స అనంతరం స్పృహలోకి వచ్చిన విశ్వాస్ ప్రమాదం తర్వాత తన పరిస్థితిని వివరించాడు. నాకు స్పృహ వచ్చే సరికి నా చుట్టూ మృతదేహాలున్నాయి. నాకు చాలాభయం వేసింది. నేను పైకి లేచి పరిగెత్తాను. ఎక్కడ చూసినా విమానం శిథిలాలే కనబడ్డాయి. నన్ను ఎవరో పైకి పట్టుకుని అంబులెన్స్ ఎక్కించి హాస్పిటల్‌కు తీసుకొచ్చారని విశ్వాస్ తెలిపాడు. విమానం జనావాసాల ప్రాంతంలో పడడంతో మృతుల సంఖ్యపై ఇప్పటికింకా స్పష్టత లేదు.

### స్పీకర్ అయ్యన్న దిగ్భ్రాంతి

అమరావతి (చైతన్యరథం): అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ దుర్ఘటనలో విమానంలో ఉన్నవారే కాకుండా, విమానం కూలిన హాస్టల్ భవనంలోని పలువురు వైద్యవిద్యార్థులు మృతి చెందడం తనను ఎంతగానో కలిచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలుపుతున్నానన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని స్పీకర్ ఆకాంక్షించారు.

# జనానికి జగన్ పోటు..!

48 ఏళ్ల క్రితం దేశంలో పేదరికం, నిరక్షరాస్యత ప్రస్తుతానికంటే పలు రెట్లు ఎక్కువగా ఉండేది. అయినా 1977లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాస్వామ్య చైతన్యంతో ఎమెర్జెన్సీ ముసుగులో రెండేళ్లపాటు అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ కనుసన్నల్లో రెండేళ్లపాటు సాగిన అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చారు. ఆ విధంగా 30 ఏళ్ల స్వతంత్ర భారతంలో కేంద్రంలో మొదటిసారిగా కాంగ్రేసేతర ప్రభుత్వం అధికారంలోకొచ్చింది. తన ఓటమికి ఇందిరాగాంధీ ప్రజల్ని తప్పుపట్టలేదు. ఇందిరా గాంధీ హత్యానంతరం 1984లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నభూతో నభవిష్యతి అనే రీతిలో రాజీవ్ గాంధీ 400 పైగా లోక్‌సభ సీట్లతో ప్రధాని అయ్యారు. అనంతరం గాడితప్పి 1989లో ఓటమి చెందారు. ఆయన కూడా ప్రజల్ని వెన్నుపోటుదారులని దూషించలేదు.

1995,1999ల్లో రెండు సార్లు ముఖ్యమంత్రి అయి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి తెలుగుజాతి ఆత్మవిశ్వాసాన్ని ఎంతగానో ఇనుమడింపజేసిన నారా చంద్రబాబు నాయుడు 2004లో ఓటమిని చవిచూశారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రతిష్టింపజేసిన తెదేపా వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు రెండు సార్లు ముఖ్యమంత్రిగా చేసి మూడోసారి 1989లో అధికారానికి దూరమయ్యారు. 1998 నుంచి ఆరేళ్లపాటు ప్రధానిగా దేశంలో మౌలిక సదుపాయల కల్పనలో విప్లవాత్మక మార్పులు తెచ్చి, అంతర్జాతీయ వ్యవహారాల్లో దేశ ప్రతిష్టను ఇనుమడింప చేసిన అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 2004లో ప్రజాదరణకు దూరమయ్యారు.

## వారంతా ప్రజాతీర్పునకు శిరసు వంచారు కానీ ఓటర్లను తప్పుపట్టలేదు.

అయితే.... మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూటే వేరు. పలు కల్లబొల్లి మాటలు, విన్యాసాలతో 2019లో 153 అసెంబ్లీ స్థానాలతో అధికారం చేపట్టి ఐదేళ్ల తర్వాత భారీ ప్రజా తిరస్కారానికి గురై కేవలం 11 స్థానాలకు పతనమయ్యారు.

తానూహించని ఈ పరిణామానికి ఆయన మైండ్ బ్లాకయ్యింది. ఓడినప్పట్నించీ ప్రజలపై ఉక్రోషాన్ని పెంచుకుని ప్రజాస్వామ్యం ప్రసాదించిన ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లను ఇంతకుముందెవరూ చేయని విధంగా నిస్సిగ్గుగా వెన్నుపోటుదారులుగా అభివర్ణించే దుస్సాహసం చేశారు. ఈ విచిత్ర ప్రవర్తనకు కారణాలు విశ్లేషించడం అవసరం.

## ప్రజలేం కోరుకుంటారు?

ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, తదనంతరం జగన్ రెడ్డి తరచుగా చేసే వ్యాఖ్యల్ని నిశితంగా పరిశీలిస్తే ఆయన నైజం, మానసికత వెల్లడవుతాయి. ఆయన పదే పదే వల్లెవేసే మాట...ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు రూ.2.70 లక్షల కోట్ల ప్రభుత్వ ధనాన్ని డిబిటి ద్వారా పలు వర్గాలకు బదిలీ చేశారు. ఈ వితరణ తనకెంతగానో లాభించి 2024లో తనకు మరోసారి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడుతుందని ఆయన బలంగా నమ్మారు.

ఈ నేపథ్యంలోనే రూ.500 కోట్ల ప్రజాధనంతో విశాఖ సముద్రతీరంలో తన కుటుంబం కోసం ఒక విశాల సౌధాన్ని నిర్మించుకున్నారు. అయితే...ఐదేళ్లుగా జగన్ రెడ్డి నిజస్వరూపాన్ని ఆకళింపు చేసుకున్న ప్రజలు ఆయన కోరుకున్న రెండో ఛాన్స్‌కు స్పష్టంగా నో అని చెప్పారు. దాంతో జగన్‌రెడ్డి ప్రస్తుతం ఎక్కువగా బెంగుళూరు ప్యాలెస్‌లో ఉంటున్నారు.

ఈ జగన్‌రెడ్డి ఉదంతంతో విశ్లేషించాల్సిన విషయం ఏంటంటే...తామెన్నుకున్న ప్రభుత్వం నుంచి ప్రజలు ఏమి ఆశిస్తారు? అదే ప్రజ ఐదేళ్ల తర్వాత వారినెందుకు తిరస్కరిస్తారు, ఆ విధంగా తిరస్కారానికి గురైన జగన్ రెడ్డి ప్రజల కాలర్లు పట్టుకుని...రూ.2.70 లక్షల కోట్లు మీ చేతుల్లో పెట్టినా ఎందుకు నాకు వెన్నుపోటు పొడిచారు అని ఎందుకు అడుగుతున్నారు? క్లుప్తంగా... ప్రజలకేంకావాలి అన్నది ప్రధాన ప్రశ్న.



## రోటీ, కపడా ఔర్ మకాన్ చాలా?

1977లో ఇందిరా గాంధీకి వ్యతిరేకంగానూ, 2024లో జగన్ రెడ్డికి వ్యతిరేకంగానూ ప్రజలిచ్చిన తీర్పుల్లో ఎంతో సామీప్యం ఉంది. వారిరివురూ తాము పేద ప్రజల హృదయ సామ్రాట్టులమని, తామేంచేసినా చెల్లుతుందని గట్టిగా విశ్వసించారు. డాక్టర్ అంబేద్కర్ విరచిత పవిత్ర భారత రాజ్యాంగాన్ని యథేచ్ఛగా ఉల్లంఘించారు. తామేంచేసినా చెల్లుతుందనే అహంకారంతో అధికార వ్యవస్థలన్నింటినీ స్వార్థ ప్రయోజనాలకు దురుపయోగం చేశారు. ఈ ధోరణిలో భాగంగానే...పేదల పేరుతో తాను నడిపిన బటన్ నొక్కుడు వ్యవహారం తాను పాల్పడ్డ బొక్కుడు నిర్వాకాల్ని మరుగున పడేస్తుందని జగన్ రెడ్డి ప్రగాఢ నమ్మిక. ఈ స్ఫూర్తితో రాష్ట్రంలో అందినకాడికి దోపిడీకి దారులు తీశారు. మద్యం విక్రయాల నుంచి, పేదల ఇళ్ల నిర్మాణం వరకు, చివరికి పవిత్ర తిరుపతి లడ్డూలు కూడా జగన్ రెడ్డికి అక్రమ ఆదాయ వనరులుగా మారాయి. విలువైన ప్రకృతి వనరులు మట్టి, ఇసుక, ఖనిజాలు, ప్రభుత్వ భూములు, అడవులు ఆయన, అనుచరుల ఖజానాలకు సోపానాలయ్యాయి. వ్యాపారస్తులు, పెట్టుబడిదారుల్ని కూడా పీల్చి పిండిచేసి రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారు.

తమ ఖజానాలు నిండి పొంగి పొరలే కొద్దీ మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాజకీయ వికృత క్రీడకు తెరతీశారు. రాజకీయ ప్రత్యర్థుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల్ని హరించి వారిని భయభ్రాంతులు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డగోలుగా దుర్వినియోగం చేశారు. నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలో ఉంటూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన నారా చంద్రబాబు నాయుడిని కుయుక్తులతో జైలుపాలు చేయడంతో జగన్ రెడ్డి రాజకీయ వికృత క్రీడ పరాకాష్టకు చేరుకుంది. ఈ తీరున రాష్ట్రంలో మున్నెన్నడూ లేనివిధంగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. ప్రజాజీవితంతో పాటు రాజకీయాల్లో ఒక దుష్ట భాష, సంస్కృతి పురుడుపోసుకుని దినదినమానంగా వర్ధిల్లాయి. వీటితో సహజంగానే ప్రజల్లో జగన్ రెడ్డి పట్ల వెగటు పుట్టింది. ఇదేమీ గమనించని జగన్ రెడ్డి తన సహజ ధోరణిలో విశాఖలో రాజప్రాసాదాన్ని మించే విలాస భవనాన్ని కట్టుకోవడంలో నిమగ్నమయ్యారు.

స్థూలంగా తన అరాచక, అప్రజాస్వామిక, అవినీతి ధోరణులతో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజల ముందు తనకు తాను సాక్షాత్కరించుకున్నారు. అదెలాగంటే తాను భారత రాజ్యాంగానికి అతీతుడనని, చట్టాలు, న్యాయ సూత్రాలు తనకు అన్వయించవని, పాలించడానికే తాను పుట్టానని. దీంతో పాటు ప్రజల పట్ల తనకున్న చౌకబారు అభిప్రాయాల్ని కూడా బయటపెట్టుకున్నారు. నేడు గడవడానికి ప్రజల చేతుల్లో కాస్త డబ్బుపడేస్తే వారు దేనినీ పట్టించుకోరని, తమ భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు గురించి ప్రజలు ఆలోచించరని, రాజ్యాంగ ప్రసాదిత ప్రాథమిక హక్కులైన స్వేచ్ఛా, స్వతంత్రాలు వారికి పట్టవని, నియమ నిబంధనలతో కూడిన రుజు పాలన పట్ల ప్రజలకు ఆసక్తి ఉండదని జగన్ రెడ్డి బలమైన విశ్వాసం. ఆయన ఐదేళ్ల పాలన ఇటువంటి దుర్మార్గాలకు అనునిత్యం పట్టంకట్టడం ప్రజలు కనులారా చూశారు.. అనుభవించారు...అందుకనే తిరస్కరించారు.

1977, 2024లో ఇందిరాగాంధీ, జగన్మోహన్ రెడ్డిలకు వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పులు ఒక విషయాన్ని స్పష్టం చేశాయి. అదేమంటే...రోటీ, కపడా ఔర్ మకాన్ (తిండి, గుడ్డ, గూడు) ప్రజల కనీస అవసరాలైనా, వాటితో సరిపుచ్చుకోవడమే కాకుండా ప్రజలు వాటిని మించి గౌరవ ప్రదమైన జీవితాన్ని కోరుకుంటారని స్పష్టమైంది. ఒక దశలో కనీస అవసరాల్ని పొందడం తమ హక్కుగా ప్రజలు భావిస్తారని, తమ స్వేచ్ఛాస్వతంత్రాలకు హాని కలిగే పరిస్థితుల్లో వారు తిరగబడతారని ఈ రెండు తీర్పులూ స్పష్టం చేశాయి. దీంతోపాటు పాలకుల నుంచి మంచి భాష, మంచి నడవడిక, మంచి పాలనను ప్రజలు ఆశిస్తారని, దైనందిక జీవన విషయాల్లో తలమునకలై ఉన్న ప్రజలు ప్రతి రోజూ వీటిని గమనిస్తారని, వారి అంచనాలకు విరుద్ధంగా పాలకులు నడిస్తే వారిపై ప్రజలు ప్రజాస్వామిక రీతిలో తిరగబడతారని కూడా ఆ తీర్పులు స్పష్టం చేశాయి.

ప్రజాభిప్రాయాలు, ఆశలు, ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటే జగన్...జగన్ రెడ్డిలా ఎలా అవుతారు. ఆయన పుట్టుక, పెరిగిన నేపథ్యం జగన్ రెడ్డిలోని ప్రజాస్వామ్య, ప్రజావ్యతిరేక తీరుకు బలమైన పునాదులు వేసి సుసంపన్నం చేశాయి. వీటి పర్యవసానమే ఐదేళ్లపాటు జనాన్ని గాయపరిచిన జగన్ పోటు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజాభీష్టాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డే నిజమైన వెన్నుపోటుదారుడు.

## భిన్న ధృవాలు

ప్రజా జీవితంలో చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డిలు భిన్న ధృవాలని రాష్ట్ర ప్రజలకు విదితమే. ప్రజల జీవితాల్ని మెరుగుపరిచే సాధనం ప్రజాస్వామ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బలంగా విశ్వసిస్తారు. ప్రజాస్వామ్య ముసుగులో అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగం చేసే విద్యలో జగన్ రెడ్డి నిష్ణాతుడు. కనుకనే 2024 ప్రజాతీర్పునకు అనుగుణంగా వారిరువురూ నడుచుకుంటున్నారు. గత సంవత్సరంగా ప్రతి రోజూ ప్రజా శ్రేయస్సు కొరకు, యువత ఉజ్వల భవిష్యత్తు కోసం తపిస్తూ పలు ఆలోచనలు, ప్రయత్నాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. దీనికి భిన్నంగా తనను ఓడించారంటూ ప్రజలపై ఆగ్రహంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్య వ్యతిరేక జపం చేస్తున్నారు. ఈ మానసిక వైకల్యంతో...ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల సమయమున్నా మళ్లీ అధికారం చేపట్టి తమ రాజకీయ ప్రత్యర్థులు, నియమాల ప్రకారం నడుచుకుంటున్న అధికారుల భరతం పడతానంటూ జగన్ రెడ్డి నిత్యం ఊగిపోతున్నారు. ఈ విధమైన పగ, ప్రతీకారాలతో ఎదురయ్యే అనర్థాల పట్ల ప్రజలు అప్రమత్తతతో ఉండాలి. స్వీయ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం ఈ విధంగా బరితెగించి నడుచుకునే నాయకుల్లో జగన్ రెడ్డి అగ్రస్థానంలో ఉంటారు. తస్మాత్ జాగ్రత్త!

## ప్రజారోగ్యం-జగన్ రెడ్డి నమూనా

బటన్ నొక్కడమే అన్ని ప్రజా సమస్యలకు పరిష్కార మార్గంగా భావించిన జగన్ రెడ్డిని ప్రజలు ఎందుకు తిరస్కరించినట్లు? ప్రజలకు నొప్పి తగిలితేనే కదా వారు మార్పు కోరుకునేది. ఇందుకు సంబంధించి ప్రజారోగ్య రంగంలో జగన్ హయాంలో నెలకొన్న పరిస్థితిని స్థూలంగా పరిశీలిద్దాం. జగన్ రెడ్డి పాలించిన ఆ ఐదేళ్ల కాలం భారీ ప్రకటనలు, ఆచరణ శూన్యతలకు ఆలవాలం. ఇందుకు ప్రజారోగ్య రంగం ఒక విశిష్ట సాక్ష్యం. రూ.8,400 కోట్ల ఖర్చుతో 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ఏర్పాటు చేస్తానని చెప్పి, అధికారంనుండి దిగిపోయే నాటికి అందులో కేవలం 14 శాతం మాత్రమే ఖర్చు చేసి తదుపరి బాధ్యతను కూటమి ప్రభుత్వంపై వదిలేశారు. నాడు-నేడు కార్యక్రమం కింద రూ.12,000 కోట్లతో వైద్య సదుపాయాల స్వరూపాన్ని సమగ్రంగా మార్చివేస్తానని బీరాలు పలికిన మాజీ ముఖ్యమంత్రి అందులో కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు చేసి తదుపరి కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వ వాకిట వదిలేశారు. జీరో వేకెన్సీ పాలసీ కింద వైద్య రంగంలో నియమాకాలన్నింటినీ పూర్తి చేశానని జగన్ రెడ్డి గొప్పలు చెప్పుకున్నారు. వాస్తవంలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ ఐదేళ్లూ వైద్య రంగంలో కూడా అవినీతి అన్ని స్థాయిల్లో తాండవించింది. ప్రతి విషయంలోనూ రాజకీయ జోక్యం మితిమీరి వ్యవస్థ అస్తవ్యస్తమయ్యింది. ఉద్యోగ నియమాకాల లిస్టులు కలెక్టర్ల కార్యాలయాల నుంచి కాకుండా వైసిపి నేతల ఇళ్లనుంచి వచ్చాయి.

వందలాది మంది డాక్టర్లు అనుమతుల్లేకుండా పనికి ఎగనామం పెట్టారు. డ్యూటీకి వచ్చిన వారు మొక్కుబడిగా సంతకాలు చేసి స్వంత పనుల్ని చక్కబెట్టుకున్నారు. ప్రజలు...ముఖ్యంగా పేదల ఆరోగ్యంపట్ల చిత్తశుద్ధి ఉన్న ఏ ముఖ్యమంత్రి అయినా ప్రజారోగ్య రంగాన్ని ఈ విధంగా గాలికొదిలేస్తారా? అది జగన్‌కే సాధ్యం. అట్టి వారసత్వాన్ని అందుకున్న కూటమి ప్రభుత్వం పరిస్థితిని మెరుగుపరచడానికి నడుం బిగించి మొదటి ఏడాదిలో మార్పు తేగలిగింది. జగన్ పుణ్యమా అని ఇంకా చేయాల్సింది చాలా ఉంది... చేస్తామని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం తరఫున ప్రజలకు హామీ ఇస్తున్నాను.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత మేరకు ఆరోగ్య, ఐశ్వర్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా ఆరోగ్య రంగంలో ముందుకు పోతున్నాం. ఇది మా విద్యుక్త ధర్మంగా భావిస్తున్నాం. ఎందుకంటే...ప్రజాస్వామ్యంలో ప్రజలే నిజమైన అధినేతలని కూటమి విశ్వసిస్తోంది. ఓడించారని ప్రజల్ని వెన్నుపోటుదారులుగా దూషించే ధూర్తులకు మేము భిన్నం.

**సత్యకుమార్ యాదవ్**
రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ,
వైద్యవిద్యా శాఖా మంత్రి

# విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

- ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం
- షైనింగ్ స్టార్స్ అవార్డులతో పేద విద్యార్థులకు ప్రోత్సాహం
- ఏడాదిలోనే విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలకు మంత్రి లోకేష్ నాంది
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన మంత్రి



సింగరాయకొండ (చైతన్యరథం): విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు ప్రభుత్వ పాఠశాలలో గురువారం నాడు సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజన పథకాన్ని మంత్రి డోలా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... పేద విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వం సన్న బియ్యంతో అన్నం పెడతామని చెప్పి చివరికి పేదల ఆశలకు సున్నం పెట్టిందని దుయ్యబట్టారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి అయ్యాక విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచారన్నారు. విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేసి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పించారని కొనియాడారు. ప్రాథమిక పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. షైనింగ్ స్టార్స్ అవార్డులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ 20వేల ప్రైజ్ మనీతో ప్రోత్సహిస్తూ వారిలో సాధించాలనే పట్టుదలను పెంచుతున్నామని మంత్రి డోలా పేర్కొన్నారు.

## శాప్ కార్యాలయంలో ఘనంగా స్వర్ణాంధ్ర వేడుకలు

**కూటమి సర్కార్‌కు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపిన శాప్ ఛైర్మన్ రవినాయుడు - పెద్ద ఎత్తున పాల్గొన్న క్రీడాకారులు, యువకులు, శాప్ ఉద్యోగులు**



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సుపరిపాలన–స్వర్ణాంధ్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి సర్కార్‌కు క్రీడాపరికరాలతో శాప్ ఛైర్మన్ వినూత్నంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు, శాప్ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని థ్యాంక్యూ సీఎం సార్ ఫర్ సక్సెస్‌ఫుల్ గవర్నెన్స్ అంటూ ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. క్రికెట్, బ్యాడ్మింటన్, టెన్నిస్ క్రీడల పరికరాలతో అక్షరాల రూపంలో థ్యాంక్యూ సీబీఎన్ వన్ ఇయర్ అంటూ సరికొత్తగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆనందోత్సాహాలతో బాణాసంచా కాల్చడంతోపాటు 12 నెలలు పూర్తయిన సందర్భంగా 12 కేజీల కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ సంతోష్‌కుమార్, శాప్ ఏఓ ఆర్.వెంకటరమణ నాయక్, టీఎస్ఓ ఎస్వీ రమణ, ఎస్ఓలు కోటేశ్వరరావు, మహేష్, సురేంద్ర, కిషోర్, ఏడీ వేణు, అసోసియేషన్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎన్‌డీబీ రోడ్ల పనుల్లో

# వేగం పెంచాలి

**- సమీక్షలో మంత్రి జనార్ధన్‌రెడ్డి**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ) ఆధ్వర్యంలో చేపట్టిన రహదారుల పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. విజయవాడలోని ఆర్ అండ్ బీ శాఖ ఈఎన్ సీ కార్యాయలంలో ఎన్‌డీబీ రహదారుల అభివృది పనుల పురోగతిపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధులు, శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఏడాది చివరి నాటికి ఎన్‌డీబీ రోడ్ల అభివృద్ధి పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా నిర్దిష్ట ప్రణాళికతో సాగాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌డీబీ కింద ఇప్పటి వరకు రూ. 637.76 కోట్ల మేర పనులు పూర్తయ్యాయన్నారు. వచ్చే ఏడాదికి ఎన్‌డీబీ రోడ్ల అభివృద్ధి పనులను పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాల వారీగా ఎన్‌డీబీ రోడ్ల పనుల పురోగతి వివరాలపై అధికారులను మంత్రి ఆరా తీశారు. కొన్ని జిల్లాలో ఎన్‌డీబీ రోడ్ల అభివృద్ధి పనులు ఆలస్యం కావడానికి కారణాలు తెలుసుకుని, ఆయా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అదే సమయంలో ఎన్‌డీబీ నుంచి రావాల్సిన నిధుల విషయంలో జాప్యంపై అధికారులను ప్రశ్నించారు. రోడ్ల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి కావడానికి నిధులు కొరత తలెత్తకుండా.. ఎన్‌డీబీ నుంచి నిధులు తెచ్చుకోవడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్‌డీబీ ప్రతినిధులను మంత్రి జనార్ధన్‌రెడ్డి శాలువాతో సన్మానించి, శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేశారు.

కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రోడ్ల పనులు జరుగుతున్న తీరుపై ఎన్‌డీబీ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. గత 10 నెలలుగా రాష్ట్రంలో ఎన్‌డీబీ రహదారుల పనుల అభివృద్ధిలో గుర్తించదగిన పురోగతి ఉందన్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ శాఖ ఎన్‌డీబీ రోడ్ల పనులను తిరిగి చేపట్టి వేగంగా పూర్తి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ ఈఎన్‌సీ నయిముల్లా, ఏపీఆర్డీసీ ఎండీ శ్రీనివాసరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏడాది సుపరిపాలనలో అభివృద్ధి దిశగా అడుగులు

**రూ.251.69 కోట్లతో అద్దంకిలో అభివృద్ధి పరుగులు - విజన్ 2047 లక్ష్యం దిశగా మంత్రి గొట్టిపాటి అడుగులు**



అద్దంకి (చైతన్యరథం): రాష్ట్ర స్థాయిలో కీలకమైన విద్యుత్ శాఖను తనదైన రీతిలో ముందుకు నడిపిస్తున్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్... తన సొంత నియోజకవర్గమైన అద్దంకిని ఏడాది కాలంలో అభివృద్ధిలో పరుగులు పెట్టించారు. రూ.251.69 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలను మంత్రి గొట్టిపాటి అద్దంకి ప్రజలకు అందించారు. నియోజకవర్గంలో వాడవాడలా కమ్యూనిటీ హాళ్లు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణాలను చేపట్టారు. అంతేగాక విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్.. నియోజకవర్గంలోని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశారు. అంతేగాక కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కూడా బాలికలకు వసతి గృహాలను నిర్మించారు. విద్యకు బాలికలు దూరం కాకుండా విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. కేవలం ప్రభుత్వం నుంచి మాత్రమే సాయం ఆశించక, సీఎస్ఆర్ నిధులను కూడా తీసుకొచ్చి అభివృద్ధిని పరుగులు పెట్టించారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి గొట్టిపాటి గురువారం అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సంతమాగులూరు, జె.పంగలూరు మండలాల్లో పర్యటించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన మంత్రి గొట్టిపాటి... అనంతరం జె.పంగలూరు మండలం ముప్పవరం గ్రామంలో రూ.20 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ లను ప్రారంభించారు. ఆ తరువాత లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన తోపుడు బండ్లను 16 మంది చిరు వ్యాపారస్థులకు అందించారు. అదే విధంగా సంతమాగులూరు మండలం సజ్జాపురం గ్రామంలోనూ పర్యటించిన మంత్రి, రూ.1.20 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, ఎల్ఓసీలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అద్దంకి ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన విజన్ 2047 తోనే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

**కూటమితో ఊరట....**

దార్శనిక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనలో... కేవలం అద్దంకి నియోజకవర్గంలోనే రూ.251.69 కోట్లతో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలందరూ ప్రత్యక్ష నరకం చూశారని తెలిపారు. అమరావతి రాజధాని ప్రాంతంలో గతంలో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను కూడా నాశనం చేశారని చెప్పారు. రోడ్లను కూడా తవ్వేసి, గ్రావెల్ అమ్ముకున్న నీచమైన చరిత్ర వైసీపీ నాయకులదని విమర్శించారు. అభివృద్ధి జరగనీయకుండా, పెట్టుబడిదారులను భయభ్రాంతులకు గురి చేసి రాష్ట్రం నుంచి తరిమేశారని గొట్టిపాటి ఆరోపించారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క కిలోమీటర్ రోడ్డు వేయకుండా, కనీసం మరమత్తులు చేయకుండా ప్రజలను నానా ఇబ్బందులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడిప్పుడే వికాసం వైపుగా అడుగులు వేస్తోందన్నారు. ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా పయనిస్తున్నట్లు స్పష్టం చేశారు.

**మోడల్ నియోజకవర్గంగా అద్దంకి....**

ఒక్క ఏడాది కాలంలోనే అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో రూ.251.69 కోట్లతో వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులను పూర్తి చేసినట్లు మంత్రి గొట్టిపాటి ప్రజలకు వివరించారు. మొత్తంగా 832 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్, ఎల్ఓసీ చెక్కులను అందించామన్నారు. అదే విధంగా సుమారు 550 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు సీఎస్ఆర్ కింద ఉచితంగా సైకిళ్లను అందించామని., అద్దంకి నియోజకవర్గం మొత్తం మీద మరో 10,000 మంది బాలికలకు త్వరలోనే కొత్త సైకిళ్లను అందిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా రూ.3.84 లక్షల తో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించామని మంత్రి తెలిపారు. 42 మంది దివ్యాంగులకు ఉచితంగా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు ఇప్పటికే పంపిణీ చేశామని త్వరలోనే మరో 100 మందికి అందిస్తామని చెప్పారు. 300 మందికి పైగా తోపుడు బండ్లను చిరు వ్యాపారులకు ఇచ్చామని చెప్పారు. మేదరమెట్ల గ్రామంలో 374 మంది ఎస్టీ కుటుంబాలకు శాశ్వత నివాస హక్కు పత్రాలను అందించడం, దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం, వివిధ సామాజిక వర్గాల ఉపయోగార్థం కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే అద్దంకి నియోజకవర్గాన్ని మోడల్ నియోజవర్గంగా అభివృద్ధి చేసే క్రమంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న సీఎం చంద్రబాబుకు నియోజకవర్గం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

**అన్ని వర్గాల వారికీ.... కూటమితోనే న్యాయం....**

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపు, ఈబీసీ వర్గాలన్నింటికీ కూటమి ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించి ప్రాసంగులపాడు, పమిడిపాడు, కుంకుపాడు, మోదేపల్లి, భూదవాడ, కొమ్మినేనివారిపాలెం, కొండమూరు, ఏల్చూరు, రావినూతల, తక్కెళ్లపాడు, నాగులపాడు గ్రామాల్లో రూ.2.99 కోట్లతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. బీసీ సామాజిక వర్గానికి సంబంధించి రూ.40 లక్షలతో పంగులూరు, టీ.కొప్పెరపాడులో అభివృద్ధి పనులు చేశామన్నారు. అదే విధంగా కొమ్మాలపాడులో కాపు సామాజిక వర్గానికి కూడా రూ.50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. వీటితో పాటు కోట్లాది రూపాయిలతో నియోజకవర్గంలో ప్రజలందరికీ ఉపయోగపడే ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఆయన తెలిపారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో కొత్తగా 13233 కేవీ సబ్ స్టేషన్ తో పాటు 10 సబ్ స్టేషన్లు మంజూరు చేసినట్లు చెప్పిన మంత్రి గొట్టిపాటి.., మొత్తంగా రూ.82 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టామని వెల్లడించారు.

## అభివృద్ధి వెలుగులు సంక్షేమ మెరుపులు ప్రగతి పథంలో ఏడాది పాలన

**●విజయోత్సవ ర్యాలీలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



కాకినాడ (చైతన్యరథం): అభివృద్ధి వెలుగులతో, సంక్షేమ మెరుపులతో కూటమి ప్రభుత్వం ప్రగతి పథంలో ఏడాది పాలన పూర్తిచేసుకుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా కాకినాడ శాసనసభ్యులు శాసనసభ్యులు వనమాడి కొండబాబు కూటమి శ్రేణులతో కలిసి బాలాజీ చెరువు సెంటర్ నుండి మెయిన్ రోడ్డు, దేవాలయం వీధి మీదుగా తిరిగి బాలాజీ చెరువు సెంటర్ వరకు పాదయాత్ర చేస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నగర ప్రజలు, వ్యాపార వర్గాలు అడుగడుగున పూల వర్షం కురిపించి, భారీ గజమాలలుతో కొండబాబుకు బ్రహ్మరథం పట్టారు. నేడు తల్లికి వందనం సంక్షేమ పథకం అమలు చేయడంతో విద్యార్థుల చేత కొండబాబు, చిక్కాల రామచంద్రరావులు భారీ కేక్ కట్ చేయించారు. అనంతరం సర్వమత ప్రార్థనలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... రాష్ట్రానికి కమ్ముకున్న చీకట్లను తొలగి, అభివృద్ధి వెలుగులు విరజిమ్ముతూ సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో అందిస్తూ ప్రచారంజికంగా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తి చేసుకున్నదని, ప్రతి తల్లికి ఇచ్చిన మాట ప్రకారం నేడు ప్రతి విద్యార్థికి 15,000 తల్లికి వందనం సంక్షేమ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, దళిత జాతికి ముద్దుబిడ్డగా, బీసీ వర్గాలకు పెద్దన్నగా, కార్మికులకు అండగా, మైనారిటీ సంక్షేమానికి రథసారథిగా, చంద్రబాబు పాలన సాగించడం జరుగుతుందని, గత వైసిపి ప్రభుత్వ 5 ఏళ్ళ హయాంలో రహదారులకు పట్టిన గ్రహణం ఏడాది కాలంగా విడిందని, ఏడాది కాలంలో ఆంధ్ర రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువొత్తాయని, వైసీపీ అరాచక పాలనలో ఆంధ్ర రాష్ట్రం అధోగతి చేరితే నేడు చంద్రబాబు అనుభవంతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో అగ్రస్థానానికి చేరుకుంటుందని పేర్కొన్నారు.

## ఎన్డీయే కూటమితో అభివృద్ధి పరుగులు



ప్రత్తిపాడు (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి టీడీపీ కార్యాలయం నుండి శంఖవరం మండలం అన్నవరం గ్రామం వరకూ ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడిలో ప్రారంభమైన ఈ ర్యాలీ లంపగలోవ, ఉత్తరకంచి, ఒమ్మంగి, శరభవరం, గజ్జనపూడి, చింతలూరు, వెంకటనగరం, యు.జెపురం, శంఖవరం మండలం కొంతంగీ, కొత్తూరు, నెల్లిపూడి, కత్తిపూడి గ్రామాల మీదుగా అన్నవరం చేరుకొన్నారు. ర్యాలీలో అన్ని గ్రామాల్లో ప్రజలు సత్య ప్రభ రాజాకు పూలుచల్లుతూ, గజమాలలు వేస్తూ, హారతులు ఇస్తూ జేజేలు పలుకుతూ ఘన స్వాగతం పలికారు. సుమారు ఐదు గంటల పాటు కొనసాగిన ఈ యాత్ర అన్నవరంలో సత్యనారాయణస్వామి పాదాల చెంత ముగిసింది. అనంతరం ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు స్వస్తి చెప్పి ప్రజాస్వామ్య పాలనకు స్వాగతం పలికి ఏడాది అవుతున్న సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 40 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగిందని సత్యప్రభ అన్నారు. మరో 10 కోట్ల రూపాయలతో ప్రస్తుతం అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. బీటీ రోడ్లు సీసీ రోడ్లు అంగన్వాడి భవనాలు వసతి గృహాలు ఇలా అనేక రకాల అభివృద్ధి పనులు నియోజకవర్గంలో వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతన్నకు అందుబాటులో విత్తనాలు... ఎరువులు

**●గతంలో ఎన్నడూ లేని విధంగా ముందస్తు నిల్వలు.... మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో ఖరీఫ్‌కు సన్నద్ధం**

**●రైతు శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు.... వారి ప్రయోజనం కోసం ఎప్పటికప్పుడు సమీక్షలు**

**●గత ప్రభుత్వం పూర్తిగా రైతాంగాన్ని విస్మరించింది... ఐదేళ్ల పాటు విత్తనాలు, ఎరువుల పంపిణీ లేదు**



అమరావతి(చైతన్యరథం): వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ మంత్రిగా రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు. వ్యవసాయమే జీవనాధారంగా సాగును నమ్ముకున్న అన్నదాతల్లో ఆనందం వెల్లివిరిసేలా పలు కీలక నిర్ణయాలు తీసుకుని అండగా నిలుస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతులకు తక్కువ పెట్టుబడితో రెట్టింపు ఆదాయం వచ్చేలా నూతన సంస్కరణలు తీసుకువచ్చారు.

రైతులు అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకోవాలని చైతన్యం చేస్తూ వారికి బాసటగా నిలుస్తున్నారు. ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతులకు మేలు చేకూరేలా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే రైతులకు అవసరమైన రాయితీపై యంత్రాలు పంపిణీ చేశారు. ఖరీఫ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎరువులు విత్తనాలు, పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచారు. ఖరీఫ్ పనులకు రెండు నెలల ముందే రైతుల సమస్యలపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి. రైతాంగానికి ఎక్కడ ఎటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టా రు. అందులో భాగంగానే జిల్లాలో సాగు ప్రయోజనం చేకూర్చడానికి ముందస్తు ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ కు 1.63 లక్షల హెక్టార్లలో సాగుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని అంచనా వేశారు. ఆ మేరకు వ్యవసాయ శాఖ అధి కారులు సాగుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ ఖరీఫ్‌లో 1.51 లక్షల హెక్టార్లలో వరి సాగు అవుతుందని అంచనా. గత ఏడాది కంటే సుమారు 12 వేల హెక్టార్లు అధికంగా సాగులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. అలాగే 9,549 హెక్టార్ల విస్తీ ర్ణంలో ప్రధాన వాణిజ్య పంట మొక్కజొన్న వేసే అవకాశం ఉంది. దీంతో పాటు 1256 హెక్టార్లలో పత్తి, 1049 హెక్టార్లలో చెరుకు, ఇతర వాణిజ్య పంటలు సాగు చేసే అవకాశం ఉంది. ఇందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఇప్పటికే సిద్ధం చేశారు. మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలతో పాటు రైతు సేవా కేంద్రాల ద్వారా వాటిని పంపిణీ చేయనున్నారు. జిల్లాలో ఖరీఫ్‌కు అవసరమైన వరి విత్తనాలను ఇప్పటికే రైతు సేవా కేంద్రాలకు పంపిణీ చేసి రైతులకు అందు బాటులో ఉంచారు. ముందస్తు వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఇప్పటికే ఏరువాక ప్రారంభించారు. నారుమడుల తయారీ పనిలో నిమగ్నమయ్యారు. విత్తనాలు వేసుకునేందుకు వీలుగా జిల్లాలో 38,499 క్వింటాళ్ల విత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో నిల్వచేశారు. దీంతో పాటు ప్రైవేట్ యాజమాన్యాల ద్వారా కూడా నాణ్యమైన విత్తనాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

జిల్లాలో ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరగనున్న దృష్ట్యా 65 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని అంచనా వేస్తున్నారు. అందులో యూరియా 45,215 మెట్రిక్ టన్నులు, డీఏపీ 17,207 మెట్రిక్ టన్నులు, పొటాష్ 4,174 మెట్రిక్ టన్నులు ఇతర రకాలైన ఎరువులను తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో ఇప్పటికే సమీక్షలు నిర్వహించి ఆయా కంపెనీలతో ముందస్తు చర్చలు జరిపారు. అందులో భాగంగానే జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముం దే 10 వేల మెట్రిక్ టన్నుల ముందస్తు నిల్వలను సిద్ధం చేశారు. యూరియా 7233 మెట్రిక్ టన్నులు, డీఏపీ 227, ఇతర రకా లైన ఎరువులను పంపిణీకి సిద్ధం చేశారు.

## ఏడాది సుపరిపాలనతో ప్రజల్లో నమ్మకం, భరోసా

**●వందలాది కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**



కాకినాడ (చైతన్యరథం): సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలతో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకుందని ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తివంచన లేకుండా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని,కూటమి పాలనే ప్రజల పాలనగా, రాష్ట్రఅభివృద్ధి ధ్యేయంగా చంద్రబాబు పనిచేస్తున్నారని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి తెలిపారు. వలసపాకలలోని తమ నివాసం నుండి వందలాది టీడీపీ కార్యకర్తలు, నాయకులతో భారీ ర్యాలీగా పాదయాత్రగా బయలుదేరి సర్పవరం కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేకు కటింగ్ నిర్వహించి కేకు,స్వీట్లు, చీరల పంపిణీ చేపట్టి మందుగుండు సామాగ్రి కాల్చుతూ అట్టహాసంగా ఏడాది పాలన పై ఆనందోత్సాహ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని మళ్లీ గాడిలో పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలు కూటమికి అధికారం కట్టబెట్టి చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకున్నారని, కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన తదుపరి సూపర్ సిక్స్ హామీ 4 వేలకు పెన్షన్ పెంపుతో ప్రారంభించి పంచాయతీ రాజ్ వ్యవస్థకు పూర్వవైభవం వరకూ మొత్తం 142 హామీలు నెరవేర్చినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం హామీల్లో కీలకంగా పెన్షన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, దీపం 2 పథకంతో ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇవ్వడం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, చెత్త,నాలా పన్నుల రద్దు, రేషన్ షాపుల్లో రేషన్, ఉచిత ఇసుక, కర్నూల్లో హైకోర్టు బెంచ్, ఒకటో తేదీనే ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు, పెన్షన్ల చెల్లింపు, టీచర్ల 117 జీవో రద్దు, క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్, చేనేత మగ్గాలకు ఉచిత విద్యుత్, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, విశాఖ రైల్వే జోన్ పనుల ప్రారంభం అలాగే నేటినుండి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల అమలుకు ప్రభుత్వం సిద్ధం కావడం, అలాగే ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర కీలకమైన హామీల్ని ఏడాది పాలనలో నిలబెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆనందపురంలో కూటమి నేతల ఏడాది వేడుకలు

ఆనందపురం: మండలంలోని పలు గ్రామాల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పాలన చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు అనంతపురం కూడలిలో కూటమి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాల అమలుపై నాయకులు ప్రజలకు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహనక కల్పించారు. కార్యక్రమంలో శ్రీనాథ్ నారాయణరావు, రెడ్డిబాబు, అప్పలరాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కూటమి విజయోత్సవ వేడుకలు...

# విజయోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ




మండపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా మండపేటలో కూటమి శ్రేణులు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గం నలు మూలలు నుండి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు విశేష సంఖ్యలో హాజరై సందడి చేశారు. మండపేట ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు టీడీపీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా బస్టాండ్ వద్ద గల సూర్య కన్వెన్షన్ హాల్‌కు చేరుకున్నారు. మార్గం మధ్యలో కరాచీ సెంటర్ వద్ద ఎమ్మెల్యేతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు వరప్రకాష్, మండపేట నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జ్ సాయిరామ్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు నామాల చంద్రరావు తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం సూర్య కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సభకు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి సభాధ్యక్షత వహించారు.

సభలో తొలుత పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు నామాల చంద్రరావు మాట్లాడుతూ... కూటమి సాగిస్తున్న సుపరిపాలన చూసి వైసీపీ నాయకులకు నిద్రపట్టడం లేదన్నారు. బీజేపీ నేత చర్రాతి జానకి రాంబాబు మాట్లాడుతూ... జగన్‌కు ప్రతిపక్ష హెూదా కూడా దక్కనీయకుండా దేశంలోనే ఘన విజయం సాధించిన ఘనత కూటమికే దక్కుతుందన్నారు. పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు మాట్లాడుతూ... నరకాసుర వధ తరువాత ప్రజలు దీపావళి చేసుకున్నట్టు జగన్ నిరంకుశ పాలన నుండి ఏడాది క్రితం విముక్తులైన ప్రజలు నేడు వేడుకలు చేసుకోవడం జరుగుతుందన్నారు. కౌన్సిలర్ కాళ్ళకూరి స్వరాజ్య భవాని మాట్లాడుతూ... అన్నా కెంటిన్‌ల ద్వారా ఎందరో నీరు పేదలకు ఆకలి బాధలు తీర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామ స్థాయి నుండి జాతీయ రహదారులు వరకు రోడ్లన్నీ బాగుపడ్డాయన్నారు. ఇప్పనపాడు గ్రామ సర్పంచ్ భర్త కుంచె ప్రసాద్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రైతులకు ఎంతో చేసిందన్నారు. ఉపాధి హామీ కూలీలకు 50 రోజులు పని దినాలను పెంచిన ఘనత కూటమిదన్నారు. జనసేనపార్టీ నేత సరాకుల అబ్బులు మాట్లాడుతూ... మండపేటలో ఎమ్మెల్యేగా గెలవాలన్న ఆశను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వదులుకోవాలని, అది ఈ జీవితంలో జరగదని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తుందన్నారు. ఎమ్మెల్సీ వివివి చౌదరి మాట్లాడుతూ... అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతుందన్నారు. చివరగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు కష్టించి పాలన సాగిస్తుంటే జగన్ చూసి తట్టుకోలేకపోతున్నాడన్నారు. వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు, రాష్ట్ర రాజధానిలను నిర్లక్ష్యం చేస్తే కూటమి ప్రభుత్వం దీనిని గాడిలో పెడుతుందన్నారు.

# సంక్షేమాభివృద్ధితో సుపరిపాలన : ఎంపీ కేశినేని శివనాథ్

## • విజయవాడలో కూటమి పాలనకు ఏడాది సంబరాలు



విజయవాడ(చైతన్యరథం): గత ఐదేళ్ల విధ్వంసకర పాలనలో గాడితప్పిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు ఏడాదిలోనే అభివృద్ధి బాట పట్టించి సుపరిపాలనకు శ్రీకారం చుట్టారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్ల మెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్త లకు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభు త్వం, ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకుంది.. ప్రజలకు సుపరి పాలన అందించిన సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొ న్నారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తల్లికి వందనం పథకం అమలుకు శ్రీకారం చుట్టారు.. రైతులకు రైతు భరోసా ఈ నెల నుంచే అమలు కానుంది.. ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కానుందని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు, పోలవరం ప్రాజెక్ట్ పనులు మొదల య్యాయని తెలిపారు. రాష్ట్రానికి ఎన్నో ప్రతిష్టాత్మకమైన సంస్థలు వస్తున్నాయన్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ, రాజధాని ప్రాంతంలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం జరగనున్నట్లు వివరించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే దిశగానే అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతులకు రెండు మూడునెలల తర్వాత కూడా డబ్బులు పడే పరిస్థితి ఉండేది కాదు. కూటమి ప్రభుత్వంలో 24 గంట ల్లోనే రైతుల ఖాతాలో జమచేస్తున్నారు. పొగాకు, మిర్చి రైతులకు అండగా ఉంటున్నారు. విజయవాడ వరదల సమయంలో సీఎం చంద్రబాబు నగరవాసులకు తోడుగా నిలబడ్డారు. ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి కోసం కేంద్రంతో మాట్లాడి రైల్వే ప్రాజెక్టులు తీసుకు వచ్చేందుకు, నేషనల్ హవే నుంచి ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మరిన్ని అభివృద్ధి పనులతో ఈసారి 175కి 175 సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

## కూటమి ఏడాది పాలన వేడుకల్లో పాల్గొన్న దూండి రాకేష్, రవినాయుడు



విజయవాడ(చైతన్యరథం): కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా గురువారం ఉదయం విజయ వాడ పశ్చిమ నియోజకవర్గం విద్యాధరపురంలోని ఆర్యవైశ్య కార్పొ రేషన్ చైర్మన్ దూండి రాకేష్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ముఖ్యఅతిథిగా శాప్ చైర్మన్ రవినాయుడు, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్‌మీరా హాజరయ్యారు. ఈ సందర్భంగా దూండి రాకేష్ మాట్లాడుతూ జగన్ నుంచి రాష్ట్రానికి, వెల్లంపల్లి నుంచి పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు విముక్తి లభించి సంవత్సరం ఏడాది పూర్తయిందన్నారు. చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో చేయడం వల్ల రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారులను జే ట్యాక్స్‌తో పీల్చి పిప్పి చేశారని మండిపడ్డారు. నేడు వ్యాపారులు ఎవరికీ ముడుపులు చెల్లించకుండా హాయిగా వ్యాపారాలు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ సంతోష్, 43వ డివిజన్ అధ్యక్షుడు మోరబోయిన రాంబాబు, గుర్రం కొండ, శివాజీ, లక్ష్మణ్, శ్రీనివాస్, యువరాజు, ప్రసన్నలక్ష్మి, జోగేశ్వరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థలను నాశనం చేసిన వైఎస్ జగన్

- అయిదేళ్లపాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైసీపీ
- ఏడాది కూటమి పాలనలో సుపరిపాలన
- తణుకులో నిర్వహించినర సంబరాల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణ



తణుకు (చైతన్యరథం): గత అయిదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలను నాశనం చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దోపిడీయే ధ్యేయంగా పని చేశారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. అయిదేళ్ల పాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్‌మోహన్‌రెడ్డి కేవలం దోపిడీ కోసమే అధికారాన్ని అడ్డుపెట్టుకున్నారని విమర్శించారు. కూటమి పాలన ఏడాది పూర్తి అయిన సందర్భంగా గురువారం తణుకులో నిర్వహించిన సంబరాల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. స్థానిక కూటమి కార్యాలయంలో కూటమి శ్రేణుల మధ్య కేకు కట్ చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ మద్యం, ఇసుక, మట్టి ఇలా అనేక దోపిడీలు చేసి తాడేపల్లి ఖజానా నింపుకొన్నారని ఆరోపించారు. రాష్ట్ర ఖజానాకు తూట్లు పొడిచిన జగన్‌మోహన్‌రెడ్డి రూ.11 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారని అన్నారు. అలాంటి ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు మొదటి ఏడాదిలోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అన్నారు. ముఖ్యంగా పెన్షన్లు రూ.4 వేలు పెంచి ఏడాది రూ.34వేల కోట్లు అందిస్తున్నామన్నారు. మొదటి తారీఖునే 95 శాతం పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అన్నా క్యాంటీన్లను మూసివేశారని ఆరోపించారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లుతోపాటు తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమంది పిల్లలకు రూ.15 వేలు చొప్పున ఎలాంటి కోతలు లేకుండా అందిస్తున్న నేత చంద్రబాబునాయుడు అన్నారు. రాబోయే ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అయిదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేని అసమర్థ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 16 వేల ఉపాధ్యా పోస్టులను భర్తి చేసే విధంగా డీఎస్సీ నిర్వహిస్తోందన్నారు. యువతకు ఉద్యోగాల కల్పనలో భాగంగా రూ.9 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించి దాదాపు 6 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన దాట్ల సుబ్బరాజు

తాళ్ళరేపు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తాళ్ళరేవు మండలంలో వేడుకల్లో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ... ఈ ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రానున్న కాలంలో మన ప్రభుత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలు నరకం అనుభవించారని కూటమి పాలన రాకతో ప్రజలు సంతోషంగా పండుగ చేసుకుంటున్నారని అన్నారు. పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో అభివృద్ధి అద్వితీయం

## • టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అద్వితీయమైన పరిపాలన అందించారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. జంగారెడ్డిగూడెం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ ఆధ్వర్యంలో లింగాల సత్యనారాయణ అధ్యక్షతన పంగిడిగూడెం గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాట్లాడుతూ... ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ హామీలను అమలుపరుస్తూ ఏడాది కాలంలోనే అద్భుతమైన ప్రగతిని సాధించారని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సహకారం నరేంద్ర మోడీ ప్రోత్సాహంతో పవన్ కళ్యాణ్ చెలిమితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గతానికి భిన్నంగా ఎన్నడలేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. మొదటి సంవత్సరంలోనే 70 శాతంపైగా హామీలు అమలు పరిచి ప్రజల చేత శభాష్ అనిపించుకుంటున్నారని శేషు తెలిపారు.

# నరసరావుపేటలో విజయోత్సవ ర్యాలీ

**●పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, పరిశీలకుడు మన్నవ మోహనకృష్ణ**



నరసరావుపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ఏడాది గడిచిన సందర్భంగా నరసరావుపేటలో విజయోత్సవ భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే చదలవాడ అరవింద్‌బాబు, నరసరావుపేట పరిశీలకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో 94% స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక విజయానికి కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టంకట్టి నేటికి ఏడాది పూర్తయిందన్నారు. ప్రతిఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రజలు కోరుకున్న మంచి ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర నుండి రాయలసీమ వరకు సమగ్రాభివృద్ధికి సాధించిందని ఈ సుపరిపాలనను కొనసాగిస్తోందని మన్నవ మోహనకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రప్రగతికి ఇంధనం

**●సుపరిపాలనకు ఏడాది వేడుకల్లో ప్రజలతో కలిసి పాల్గొన్న ప్రత్తిపాటి**



చికలూరిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రజలు గుండెలపై చేయివేసుకొని ప్రశాంతంగా జీవిస్తున్నారని, అందుకు కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వమని, అదే రాష్ట్రప్రగతికి ఇంధనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పట్టణవ్యాప్తంగా జరిగిన మూడుపార్టీల విజయోవత్సవ వేడుకల్లో టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులతో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. తొలుత పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ప్రత్తిపాటి, కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనంతరం స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు వీధిసహా పట్టణంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన సంబరాల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు.

**చంద్రబాబు, లోకేశ్‌ల చొరవ వల్లే రాష్ట్రానికి రూ.9.70 లక్షల కోట్ల పెట్టుబడులు..**

ప్రజల సంతోషం, సంక్షేమంతో పాటు రాష్ట్ర పునరర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పటికే వారినాయకత్వంపై ఉన్న నమ్మకం, వారి చొరవ, భరోసాతోనే రూ.9.70లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు.

**తల్లికి వందనంతో 67,27,164 మంది విద్యార్థులకు మేలు**

ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భాన్ని పురస్కరించుకొని నేటినుంచే తల్లికి వందనం అమలుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి, 67,27,164 మంది విద్యార్థులకు మేలుచేసేలా నిర్ణయం తీసుకున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పథకంలో భాగంగా తమ బిడ్డల చదువుల కోసం తల్లుల ఖాతాలకు రూ.8745కోట్లు జమచేయనున్నారన్నారు. ఇప్పటికే సామాజిక పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, అన్నాక్యాంటీన్ల ఏర్పాటు, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ సహా అనేక పథకాల్ని అమలు చేశారన్నారు. ఈ నెల 21 నుంచి అన్నదాతా సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతు ఖాతాకు తొలివిడతగా రూ.7వేల ఆర్థికసాయం అందించనున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఆగస్ట్ 15న ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి అన్నిచర్యలు తీసుకున్నారన్నారు.

**జగన్ భూతం కుట్రలు..కుయుక్తుల్ని ప్రజలు తిప్పికొట్టాలి**

జగన్ భూతం రాష్ట్రప్రగతిని... ప్రజల సంతోషాన్ని జీర్ణించుకోలేకపోతోందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ భూతం విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు వైసీపీ కుయుక్తులు, కుట్రలను తిప్పికొట్టాలని, లేకుంటే రాష్ట్రం మరలా దారుణమైన పరిస్థితుల్లోకి వెళు ్తందని ప్రత్తిపాటి సూచించారు.

**ప్రజలు 15 ఏళ్లపాటు కూటమిప్రభుత్వానికే మద్ధతుపలకాలి..**

చంద్రబాబు ఆలోచనల్ని, దూరదృష్టిని ప్రపంచమే కొనియాడుతోందని, ప్రధాని మోదీ కూడా మన ముఖ్యమంత్రిని అభినందించడం ఆయన పనితీరుకు నిదర్శనమని ప్రత్తిపాటి కొనియాడారు. దేశంలోని అత్యంత అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రుల్లో మన నాయకుడు ఒకరని, 75 ఏళ్లవయసులో ఆయన అవిశ్రాంతంగా రాష్ట్రంకోసం పనిచేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

# గుడివాడ అభివృద్ధి చెందే వరకు నాకు సంతృప్తి ఉండదు

**●ఘనంగా టీడీపీ తొలి ఏడాది విజయోత్సవాలు... గుడివాడలో పండగ వాతావరణం**

**●ఉత్సవంలా జరిగిన విజయోత్సవ బైక్ ర్యాలీ... వేలాదిగా పాల్గొన్న కూటమి శ్రేణులు**

**●చిన్నపాటి స్టెప్పులు వేస్తూ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే రాము**



గుడివాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ హయంలో గడిచిన ఏడాదికాలంగా అనేక అభివృద్ధి పనులు జరిగాయని... పూర్తిస్థాయిలో గుడివాడను అభివృద్ధి చేసే వరకు నాకు సంతృప్తి ఉండదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడలో అరాచక వాదం అంతమొంది ప్రారంభమైన రామరాజ్యానికి ఏడాది పూర్తయిందన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ మొదటి ఏడాది విజయోత్సవ వేడుకలు గుడివాడ పట్టణంలో గురువారం ఘనంగా జరిగాయి. అంబరాన్ని అంటేలా జరిగిన విజయోత్సవ సంబరాల్లో పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో నియోజకవర్గ పరిధిలోని కూటమి పార్టీల శ్రేణులు వేలాదిగా పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు ప్రధాన ప్రాంతాల గుండా ఎన్టీఆర్ స్టేడియం వరకు చేరుకుంది. ర్యాలీ ఆసాంతం యువత, కూటమి శ్రేణులు జై వెనిగండ్ల, జై పవన్ కళ్యాణ్, జై జై చంద్రబాబు నినాదాలతో హోరెత్తించారు. పార్టీ పాటలకు చిన్నపాటి స్టెప్పులు వేస్తూ ర్యాలీలో సందడి చేసిన ఎమ్మెల్యే రాము కూటమి శ్రేణులను ఉత్సాహపరిచారు. స్టేడియం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము... కూటమి నేతలతో కలిసి విజయోత్సవ భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడారు... కూటమీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా అందరికీ ఆయన శుభాకాంక్షలు చెప్పారు. కూటమి శ్రేణుల సహకారం, నియోజకవర్గ ప్రజల మద్దతుతో గుడివాడలో అరాచకా పాలన అంతం చేసి రామరాజ్యాన్ని ప్రారంభమై నేటికీ ఏడాది పూర్తయిందన్నారు. ఐదేళ్ల అరాచకాన్ని తట్టుకోని నిలబడిన శ్రేణులకు ఎమ్మెల్యే రాము అభినందనలు తెలియజేశారు. గడిచిన ఏడాదికాలంగా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ముఖ్యంగా ప్రజలకు మంచి జరుగుతుందనుకునే ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలోకి ముందుకు సాగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ ఒడి ఒడిగా అమలు అవుతున్నాయని, నేడు అమ్మ ఒడి, రేపు ఉచిత బస్సు పథకం కూడా ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై విచారం వ్యక్తం చేసిన చీఫ్ విప్ జీవీ

**●విమాన ప్రమాద బాధితులకు ప్రగాఢ సానుభూతి, మృతులకు సంతాపం**



వినుకొండ (చైతన్యరథం): అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ విషాదకర ఘటన యావత్ దేశాన్ని కూడా దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. విమాన ప్రమాద బాధితులకు ప్రగాఢ సానుభూతి, మృతులకు సంతాపం ప్రకటి స్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పెనువిషాదాన్ని కలలో కూడా ఊహించలేదన్న జీవీ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయి వారందరి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నా అన్నారు. గురువారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికాప్రకటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, వారందరూ క్షేమంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. దేశంలోనే కోట్లాదిమంది ప్రజలందరి ప్రార్థనలు వారితోనే ఉన్నా యన్నారు. ఘటన జరిగిన వెంటనే రంగంలోకి దిగిన సహాయ బృందాలు, వేగంగా చర్యలు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం : భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా క్రోసూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్. ఏడాది కిందట వైసీపీ ఐదేళ్ల అంధకార పరిపాలన తొలగి ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుతో కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ఏడాది కాలంలో సీఎం చంద్రబాబునాయుడు దిశానిర్దేశంలో రాష్ట్ర అభివృద్ధికి పునాదులు పడ్డాయన్నారు. రైతు రుణమాఫీ, పింఛన్ పెంపు, ఉజ్వల విద్య, బిజినెస్ హబ్‌లతో ఉద్యోగావకాశాలు... ఇలా ప్రతి వర్గానికీ సంక్షేమాన్ని అందించేందుకు కట్టుబడి పనిచేయడం జరుగుతుందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో కూడా అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్న ఎమ్మెల్యే... నియోజకవర్గంలో రూ.84 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, ఆరోగ్య రంగంలో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

# కూటమి ప్రభుత్వ ఏడాది పాలన ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా ఉంది

**● ప్రభుత్వం ఏడాది సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరిలో సంబరాలు**

మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో సంబరాలు అంబరాన్ని అంటాయి. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలనలోని ప్రజా నిబద్ధతపై అభినందనలు తెలిపి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిందని ఏడాది పాలన ప్రజలు నచ్చే విధంగా మెచ్చే విధంగా ఉందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు, కేంద్ర సహకారంతో రానున్న నాలుగేళ్లలో అభివృద్దే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గడిచిన ఎన్నికలే అభివృద్ధికి నిదర్శనమని, భారీ మెజార్టీతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 2024 జూన్ 12న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కార్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తోందన్నారు. ఈ ఏడాదిలో కూటమి సర్కారు పాలన ఎలా సాగింధో ప్రజలు ప్రత్యక్షముగా చూసారని, రోడ్లకు మరమ్మతులతో పాటుగా సూపర్ సిక్స్‌లో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తోందన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి ఏడాది పూర్తి

**• గిద్దలూరు టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఎన్డీయే కూటమి విజయోత్సవ సంబరాలు**



గిద్దలూరు (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి కేక్ కట్ చేసి ఎన్డీయే కూటమి శ్రేణులకు తినిపించారు. అనంతరం టపాసులు పేల్చి సంబరాలు చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేగా ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తి అయిన సందర్బంగా కూటమి శ్రేణులు, అభిమానులు ఆడంబరంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సోదరుడు మాట్లాడుతూ... గత వైసీపీ పాలకులు చేసిన అరాచకాల నుండి, రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు నడుపుతున్న కూటమి ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగించి నేటికీ ఏడాది పూర్తయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి సంక్షేమాన్నే లక్ష్యంగా ప్రజలకు పాలన అందిస్తుందన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ సహకారంతో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.400 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. గత వైసీపీ పాలకులు అరాచకాన్ని ప్రోత్సహిస్తే, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. గతంలో పాలించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక తట్ట మట్టి పోసి ఒక గుంత అయినా పూడ్చారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపాలన్నారు. బటన్ నొక్కుడు పేరుతో ప్రశ్నించే వారిని గొంతు నొక్కడమే జగన్ రెడ్డి ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మహిళల సామాజిక స్వేచ్ఛకు, ఆర్థిక స్వేచ్ఛకు, రాజకీయ స్వేచ్ఛకు తెలుగుదేశం పార్టీ పునాదులు వేస్తే, వైసీపీ ప్రభుత్వం మహిళలను అవమానపరుస్తూ మహిళల గౌరవాన్ని కించపరుస్తూ పాలన కొనసాగించిందన్నారు. ఇటీవల అమరావతి రాజధానిలోని మహిళలను అగౌరవపరుస్తూ సాక్షి మీడియాలో జగన్ అనుచరులు మాట్లాడిన మాటలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయన్నారు. పొదిలిలో జగన్ పర్యటన సందర్భంగా మహిళలపై, పోలీసులపై వైసీపీ శ్రేణులు చేసిన దాడి ఆ పార్టీ పైశాచిక తత్వానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలోని మహిళలను కించపరుస్తూ సొంత మీడియా మరియు పార్టీ శ్రేణులు మాట్లాడుతుంటే, పార్టీ అధినేతగా దండించాల్సింది పోయి అలాంటి వారిని ప్రోత్సహించడం తన శాడీజానికి నిదర్శనం అన్నారు. గంజాయి మూకలకు అండగా నిలవడం రౌడీ మూకలకు మద్దతు ఇవ్వడం వైసీపీ అధినేత నైజం అని, రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమంతో ప్రజలు సంబరాలు జరుపుకుంటుంటే అది ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి అక్కస్సుతో అరాచకం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాడని వారు చేసే అరాచక కార్యక్రమాలను ప్రజలు తిప్పి కొడతారని హెచ్చరించారు.

# విమాన ప్రమాద మృతులకు ఉదయగిరి కూటమి నేతల నివాళి



వింజమూరు (చైతన్యరథం): అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి ఉదయగిరి ఎమ్మెల్యే, కూటమి నేతలు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఏడాది పాలన విజయోత్సవాలను రద్దు చేసుకొని, విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబుయాదవ్, పోలీస్ హౌసింగ్ సొసైటీ మాజీ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జ్ రంగారావు, వంటేరు జయచంద్ర రెడ్డి, కన్వీనర్లు సిహెచ్ బయన్న, మధు మోహన్ రెడ్డి, చంద్రా మధుసూదన్ రావు, సీనియర్ నాయకులు గూడా నర్సారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, అన్నపురెడ్డి వెంగళరెడ్డి, వెంగప నాయుడు, దామా మహేష్, బొల్లినేని వెంకట రామారావు, యారవ కృష్ణయ్య, గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, ఇతర ముఖ్య నేతలు తదితరులు ఉన్నారు.

# ఆదోని టీడీపీ బీసీసెల్ ఆధ్వర్యంలో విజయోత్సవం

ఆదోని (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదోని పట్టణం రెండో వార్డ్ బావాజీ పేటలో కూటమి నాయకులు గురువారం వేడుకలు చేసుకున్నారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప, వార్డు కౌన్సిలర్, భాజపా నాయకుడు సురేష్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే సగం అమలు చేశారని వెల్లడించారు. త్వరలో మిగిలిన పథకాలను అమలు చేస్తామని, ప్రజల నమ్మకాన్ని చంద్రబాబు నిలబెట్టుకుంటారని పేర్కొన్నారు.



# ఏడాది పాలన రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబిస్తోంది

## : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పురస్కరించుకుని నియోజకవర్గం ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో రావులపాలెంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ... ఆర్థిక అభివృద్ధి మరియు పురోగతికి మద్దతుగా రోడ్లు, వంతెనలు మరియు భవనాలు వంటి మౌలిక సదుపాయాలను ప్రభుత్వం మెరుగు పరచిందన్నారు. రాష ప్రభుత్వం విద్య, ఆరోగ్య సంరక్షణ, మహిళా సాధికారతను ప్రాధాన్యతగా పెట్టిన వివిధ సామాజిక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడంలో, పెట్టుబడులను ఆకర్షించడంలో మరియు ఉపాధి అవకాశాలను సృష్టించడంలో చేస్తున్న ప్రయత్నాలు వివరించారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, రైతులకు మద్దతు ఇవ్వడం మరియు గ్రామీణ జీవనోపాధులను మెరుగుపరచడంలో ప్రభుత్వం మెరుగైన పనితీరులకు కనపరుస్తోందన్నారు. ఏడాది కాలంలో కొత్తపేట నియోజక వర్గంలో 150 కోట్ల పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గుంతల రోడ్డులను ఆధునికరించడం, గ్రామాలలో రహదారులు, డ్రైన్లు ఆధునీకరణ, రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించారు. యువతకు ఉపాధి కొరకు జాబ్ మేళాల నిర్వహణ జరిగిందన్నారు. ఉచిత ఇసుక విధానం.. శాంతి యుత వాతావరణ, పర్యాటక రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం కలిసికట్టుగా తీసుకున్న చర్యలతో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు వెళుతోందని జనసేన ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాసరావు అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పనితీరు అద్భుతంగా ఉందని బీజేపీ ఇన్‌ఛార్జ్ అయినవిల్లి సత్తిబాబు గౌడ అన్నారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి, ఈదల సత్తిబాబు, కొప్పిశెట్టి ప్రసాద్, కూసంపూడి రామకృష్ణం రాజు, గనిశెట్టి వీరేష్, తోట స్వామి, సూరపురెడ్డి సత్య, కంఠంశెట్టి చంటి, గుత్తుల పట్టాభిరామారావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన

**జగన్ వల్ల రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయి అతలాకుతలంగా మారింది**

**అధికారం చేపట్టిన మూడు నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతులు చేపట్టాం**

**షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు**

నెల్లూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. వేడుకలకు నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లు హాజరయ్యారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించి అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిందని ఏడాది పాలన ప్రజలు నచ్చే విధంగా మెచ్చే విధంగా ఉందని అన్నారు. గత పాలకుల వల్ల ఆంధ్ర రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయి అతలాకుతలం అయిపోయిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ప్రజలు పెట్టుబడిదారులు కన్ఫ్యూజన్లో పడిపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ఏ ఫైల్ ఎక్కడ ఉందో ఏ ఫైల్ పై ఎవరు సంతకం చేసారో తెలియని పరిస్థితులను లెక్కలన్నీ తారుమారు చేశారని అన్నారు. గతంలో పించన్ల విషయంలో వైఎస్ఆర్సిపి మాటతప్పి విడతల వారీగా పెంచిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెంచడమే కాక మూడు నెలలది కలిపి ఇచ్చింది అని అన్నారు. మూడు తల్లికి వందనం ప్రారంభించి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే సమీక్షేమంతో పాటు అభివృద్ధి కూడా జరగాలని వచ్చిన మూడు నెలల్లోని రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తులు చేపట్టామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు వేల కోట్ల రూపాయల పెట్టుబడులను తీసుకొచ్చి ఉద్యోగ కల్పనకు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. గత పాలకులు తీసుకురాలేని



రైల్వే జోన్ ను తీసుకువచ్చి పనులు కూడా ప్రారంభించామని అది పూర్తి అయితే రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. త్వరితగతిన పోలవరం పూర్తి అవుతుందని ఆంధ్ర రాష్ట్రానికి వెన్నెముకగా ఉన్న రైతులను కాపాడుకుంటున్నామని తెలిపారు. గత పాలకులు రైతుల వద్ద ధాన్యం ఎప్పుడు కొనేవారో ఎప్పుడు డబ్బులు చెల్లించేవారో తెలియని పరిస్థితులని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేశామని రాజధాని నిర్మాణం అత్యంత వేగవంతంగా జరుగుతుందని రాబోయే కాలంలో మళ్ళీ కూటమి ప్రభుత్వానికే పట్టం కట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్టేట్‌గా నిలబెట్టాలని ప్రజలను కోరారు.

# ఏడాది పాలనలో అభివృద్ధి పరుగులు... నెల్లూరు గోమతినగర్‌లో అంబరాన్ని అంటిన సంబరాలు



నెల్లూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి చేసుకొన్న సందర్భంగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. నెల్లూరు గోమతీనగర్‌లోని మంత్రి పొంగూరు నారాయణ క్యాంపు కార్యాలయంలో విజయోత్సవ వేడుకలను టీడీపీ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించారు. జేజే నినాదాలతో హోరెత్తిన మంత్రి క్యాంపు కార్యాలయం మారుమోగింది.

12 నెలల ప్రజారంజక పాలనకు 12 కేజీల కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టిన సీటీ టీడీపీ నేతలు పంచిపెట్టారు. హామీల అమలుతో రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుండటంతో ఫుల్ జోష్‌లో టీడీపీ క్యాడర్ కనిపించింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... పండుగలా విజయోత్సవ సంబరాలు పార్టీ శ్రేణుల మధ్య జరుపుకుంటున్నామన్నారు. మంత్రి నారాయణ ప్రజా పాలనకు నేటితో ఏడాది పూర్తి సందర్భంగా ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజా పాలన ప్రారంభమై నేటికి ఏడాది పూర్తైందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు పడిందని, విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం మొదలైందని సంతోషం వ్యక్తం చేశారు.

ఇచ్చిన ప్రతీ హామీ ఒక పద్ధతి ప్రకారం అమలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి బాట పట్టిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో చెయ్యలేని ఎన్నో పనులు ఏడాదిలోనే పూర్తి చేశామన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు ఇచ్చిన మాటకు కట్టుపడి సొంతనిధులతో సహాయం చేస్తున్న గొప్ప వ్యక్తి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ అని కొనియాడారు. ప్రజలతో పాటు కార్యకర్తల మనసులు చూరగొంటున్న మహానేత మంత్రి నారాయణ అని అభివర్ణించారు. సిటీలో 46 పార్కుల ఆధునీకరణ, 54 ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. భగత్ సింగ్ కాలనీ వాసుల కల సాకారం చేసారని ధన్యవాదాలు తెలిపారు. 1400 కుటుంబాలకు శాశ్వత ఇంటిపట్టాలు త్వరలో అందుకోబోతున్నారని చెప్పారు. మూతపడ్డ వీఆర్సీ హై స్కూల్‌పై మంత్రి ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు.

అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ తాళ్ళపాక అనూరాధ మాట్లాడుతూ... చెప్పాడంటే చేస్తారు అనేందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని అభినందించారు. 2014లోనే మంత్రిగా రూ.5250 కోట్లతో నెల్లూరు సిటీని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అభివృద్ధి చేసారని చెప్పారు. మంచినీటి పథకాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల రూపకర్తగా ప్రజల మన్ననలు పొందారన్నారు. గత ప్రభుత్వం కక్షతో ఆపేసిన అభివృద్ధి పనులన్నీ మంత్రిగారు పునః ప్రారంభించారని తెలిపారు. అన్నా క్యాంటిన్లు, ఏసి బస్ షెల్టర్లు తిరిగి మంత్రి నారాయణ పునః ప్రారంభించారన్నారు. ప్రజాభీష్టం మేరకు పనులు చేస్తున్న నేతా మంత్రి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, డివిజన్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : మల్లెల రాజశేఖర్



ఓర్వకల్లు (చైతన్యరథం): రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. గత బుధవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా హుశేనాపురం గ్రామంలో కాడెద్దులతో పొలం దున్ని విత్త నాలు వేశారు. గ్రామాల్లో రైతులు ఎద్దులను శుభ్రం చేసి అలంకరించి భూమికి పూజలు చేసి దున్నడం మొవదదలు పెట్టారు. గుట్టపాడు గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, టీడీపీ జిల్లా ఉపా ధ్యక్షుడు మోహనరెడ్డి పొలంలో దుక్కులు ప్రారంభించారు. మండ లంలోని ఓర్వకల్లు, కన్నమడకల, పూడిచర్ల, నన్నూరు, లొద్దిపల్లె, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, సోమయాజులపల్లె, శకునాల, బ్రాహ్మ ణపల్లె తదితర గ్రామాల్లో ఏరువాక పౌర్ణమి వేడుకలను రైతులు ఘనంగా జరుపుకున్నారు.

# పత్తికొండలో వియోత్సవ ర్యాలీ... పాల్గొన్న కూటమి నేతలు

- **80 శాతం పథకాలు మొదటి ఏడాదిలోనే పూర్తి చేశామని వెల్లడి**




పత్తికొండ (చైతన్యరథం): పట్టణంలో కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధించి ఏడాది పూర్తయిన సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయం నుండి నాలుగు స్తంభాల సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీకి బలమైన కేడర్, కార్యకర్తల కృషి వల్లే గత ఎన్నికల్లో విజయం సాధించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా టీడీపీ కార్యకర్తలను పలురకాలుగా ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలు పార్టీని వీడకుండా అన్నివర్గాల వారిని వేధిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని కూల్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలను 80 శాతం అమలు చేశామన్నారు. రెండువేల పెన్షన్ ను నాలుగు వేలకు పెంచామని అలాగే సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. ఈరోజే తల్లికి వందనం పథకాన్ని విడుదల చేస్తున్నామన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు పథకాన్ని అందజేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుది అన్నారు. ఈనెల 21వ తేదీన అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు అందజేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆగస్టు నెలలో ప్రవేశపెట్టి నూరు శాతం హామీలను అమలు చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. అభివృద్ధి సంక్షేమంతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటే వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, నియోజకవర్గ కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమ అభివృద్ధికి కృషి చేయండి

- **మెప్మా పీడీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి (చైతన్యరథం): మహిళా సంక్షేమాభివృద్ధికి పాటుపడాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మేప్మా అధికారులకు సూచించారు. పుట్టపర్తి లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఎదురుగా పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలోని పీడీ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాలను పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని వీటిని ప్రజలకు తెలియజేశాల్సిన బాధ్యత మహిళా సంఘాలపై ఉందన్నారు. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు రామాంజనేయులు రామారావు లక్ష్మీపతి గంగాధర్ నాయుడు సామకోటి ఆదినారాయణ లాయర్ హరికృష్ణ సూర్యనారాయణ రామాంజనేయులు అబ్దుల్లా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో చాలా చోట్ల అంగన్వాడి కేంద్రాల్లో పర్యవేక్షణ కరువైందని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా గర్భిణీ మహిళకు, బాల బాలికలకు అందజేయాలని ఎమ్మెల్యే ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ అంగన్వాడి కేంద్రాలు అవసరమో తనకు వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు తీసుకుంటున్న చర్యలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు.

**పుట్టపర్తి ఖజానా కార్యాలయం సందర్శన**

పుట్టపర్తి లోని జిల్లా ట్రెజరీ కార్యాలయాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాద్‌రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సిందూరరెడ్డి సందర్శించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో రిజిస్ట్రేషన్ అవుతున్న భూములకు రావాల్సిన ప్రభుత్వ నిధులు పుట్టపర్తి జిల్లా ఖజానా కార్యాలయంలో సుమారు ఐదు కోట్లకు పైగా నిధులు నిలిచిపోయాయని ఆ నిధులను పుట్టపర్తి మున్సిపాలిటీ కార్యాలయానికి బదిలీ చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఖజానా అధికారులకు సూచించారు. గత కొన్ని ఏళ్లుగా పుట్టపర్తి మున్సిపాలిటీకి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి రావాల్సిన ప్రభుత్వ ఆదాయ పీజు జిల్లా ఖజానా కార్యాలయంలో పెండింగ్‌లో ఉందని ఆ నిధులను పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి మళ్లించాలని కోరారు.

# ఆలూరులో టీడీపీ విజయోత్సవ ర్యాలీ



కర్నూలు (చైతన్యరథం): జిల్లా ఆలూరులో కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలన సందర్భంగా టీడీపీ ఇన్‌ఛార్జ్ వీరభద్ర గౌడ్ ఆద్వర్యంలో విజయోత్సవ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భారీ ఎత్తున టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆలూరు నియోజవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వీరభద్ర గౌడ్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈరోజుతో ఏడాది అయిందని టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అవ్వ తాతలకు 3000 నుంచి ఒకేసారి 4000 వేల రూపాయల వరకు వృద్యాప పింఛన్ పెంచిందన్నారు. అలాగే వికలాంగులకు 6వేలు రూపాయలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందని, రాష్ట్రంలో పండగ వాతావరణం నెలకుందని, ప్రతి ఇంటిలో ఎంత మంది ఉంటే అంత మందికి తల్లికి వందనం వేసిన ఘనత కూటమి ప్రభుత్వం అని విద్యా విధానంలో చాలా మార్పు తెచ్చిన ఘనత కూడా కూటిమి ప్రభుత్వమే అని గతంలో పెట్టుబడులు పెట్టాలంటే ఈ రాష్ట్రంలో భయపడేవారు అని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని పెట్టుబడులు పెట్టడానికి కంపెనీలు క్యూ కడుతున్నాయని అన్నారు. రూ.12 వేల కోట్లతో అమరావతికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేశారన్నారు. త్వరలోనే ఆలూరులో కూడా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలకు ఆగస్టులో ఫ్రీ బస్సు కూడా కల్పిస్తామన్నారు.

# విమానంలో ఉన్నవారిలో ఒక్కరే ప్రాణాలతో బయటపడ్డారు

- మృతదేహాలన్నీ పూర్తిగా కాలిపోయాయి
- డీఎన్ఏ పరీక్షల తర్వాతే వివరాలు ప్రకటిస్తాం
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



అహ్మదాబాద్: ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో ఆస్పత్రులకు వెళ్లి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం ఆయన గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి మీడియాతో మాట్లాడారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా-171 విమాన ప్రమాదంపై యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైందన్నారు. ప్రమాద సమయంలో విమానంలో 230మంది ప్రయాణికులు, 12మంది సిబ్బంది ఉండగా ఒక్కరు మాత్రమే క్షేమంగా బయటపడినట్లు తెలిసింది. అతడిని కలిశాను. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాను. ఘటన జరిగిన వెంటనే గుజరాత్ సర్కార్ వేగంగా స్పందించింది. ప్రమాద సమయంలో విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉంది. విమానం పేలిన వెంటనే ఇంధనం అంటుకుని మంటలు వ్యాపించాయి. భారీస్థాయిలో మంటలు వేగంగా వ్యాపించడంతో ఎవరినీ కాపాడే పరిస్థితిలేకుండా పోయిందని అమిత్ షా వివరించారు. మృతదేహాలన్నీ పూర్తిగా కాలిపోవటంతో మృతుల వివరాలు తెలుసుకునేందుకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నాం. మృతుల కుటుంబ సభ్యుల డీఎన్ఏలు సేకరించి పరీక్షలు చేయాల్సి ఉంది. డీఎన్ఏ టెస్టులు చేశాకే మృతుల గురించి పూర్తి వివరాలు ప్రకటిస్తామని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన విదేశీ ప్రయాణికుల గురించి ఆయా దేశాల్లోని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామన్నారు.

# బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానాలపై చర్చ



అహ్మదాబాద్: విమానయాన చరిత్రలో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే కుప్పకూలింది. ప్రమాదానికి గురైన బోయింగ్‌కు చెందిన 787 డ్రీమ్‌లైనర్ విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాద ఘటన నేపథ్యంలో బోయింగ్ విమానాల భద్రత అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ సంస్థ రూపొందించిన ఈ డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై చర్చలు జరుగుతున్నాయి. డ్రీమ్‌లైనర్ విమానాల్లో ఇప్పటికే పలుమార్లు సాంకేతిక సమస్యలు తలెత్తినా.. విమానం కుప్పకూలడం మాత్రం ఇదే తొలిసారి.

**నాన్‌స్టాప్‌గా 13వేల కిలోమీటర్లు...**

అమెరికాకు చెందిన విమాన నిర్మాణ సంస్థ బోయింగ్ రూపొందించిన వైడ్ బాడీ మోడల్స్‌లో 787-8 డ్రీమ్‌లైనర్ ఒకటి. ఇందులో ఒకేసారి 242-290 మంది వరకు (కన్ఫిగరేషన్ బట్టి) ప్రయాణించొచ్చు. 2011లో బోయింగ్ దీన్ని విపణిలోకి తెచ్చింది. ఎయిర్‌లైన్ సంస్థలు ఖండాంతర ప్రయాణాలకు ఈ మధ్యస్థ పరిమాణం కలిగిన విమానాలను ఎక్కువగా వినియోగిస్తుంటాయి. ఈ ఎయిర్ క్రాఫ్ట్ నాన్‌స్టాప్‌గా 13,590 కిలోమీటర్లు ప్రయాణించగలదు. ప్రధాన నగరాల మధ్య నాన్-స్టాప్ ప్రయాణాలకు ఈ మోడల్ విమానాలను ఎక్కువగా వినియోగిస్తుంటారు.

విమాన బాడీ 50 శాతం కంటే ఎక్కువ కార్బన్ ఫైబర్ సమ్మేళనాలతో నిర్మితమైంది. ఇది స్టీల్ కంటే బలంగా ఉంటుంది. అల్యూమినియం కంటే తేలికైనది. దీంతో ఇంధనాన్ని సమర్థంగా వినియోగించుకొంటుంది. పర్యావరణహితమైనదిగా కూడా దీనికి పేరుంది.

**సాంకేతిక సమస్యలు**

బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం హైడ్రాలిక్ లీక్ సమస్యలు, బ్యాటరీ సమస్యలతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయిన సందర్భాలు ఉన్నాయి. బోయింగ్ ఇంజినీర్, విజిల్ బ్లోయర్ సామ్ సలేహ్‌పూర్ గతంలో న్యూయార్క్ టైమ్స్, సీఎన్ఎన్ వంటి మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో గతంలో దీనిపై ఆరోపణలు చేశారు. బోయింగ్ 777, 787 డ్రీమ్‌లైనర్ మోడళ్ల నిర్మాణంలో నాణ్యత లోపించిందని ఆరోపించారు. దీనివల్ల దీర్ఘకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈ విమానాల తయారీని పూర్తిగా నిలిపేయాలని డిమాండ్ చేశారు. అయితే తమపై వచ్చిన ఆరోపణలను బోయింగ్ కొట్టిపారేసింది. తాజా ఘటనపై లోతైన దర్యాప్తు జరిగాక ఈ ఆరోపణల్లో వాస్తవాలు నిర్ధారణ అవుతాయి. మరోవైపు ఈ ప్రమాద ఘటన నేపథ్యంలో బోయింగ్ కంపెనీ షేర్లు పతనం అయ్యాయి. అమెరికా ప్రీ మార్కెట్లో 8 శాతం మేర క్షీణించాయి.

# భారత్‌లో జరిగిన భారీ విమాన ప్రమాదాలు..



అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం ఘోర ప్రమాదానికి గురయిన నేపథ్యంలో భారత్‌లో జరిగిన విమాన ప్రమాదాల గురించి చర్చ మొదలయింది. గత ఐదేళ్లలో దేశంలో జరిగిన విమాన ప్రమాదాల్లో ఇది ఘోరమైనదని నిపుణులు భావిస్తున్నారు. గతంలో జరిగిన భారీ విమాన ప్రమాదాల వివరాలు చూస్తే..

2020 కరోనా మహమ్మారి సమయంలో విదేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా బోయింగ్ 737-800 విమానం దుబాయ్ నుంచి కేరళలోని కోజికోడ్‌కు బయలుదేరింది. అదే సమయంలో భారీ వర్షం కారణంగా అదుపుతప్పింది. 30 అడుగుల లోయలో పడి విమానం రెండుగా చీలిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు సహా 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 100 మందికి పైగా గాయపడ్డారు.

2010 మేలో మంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఐఎక్స్-812 కుప్పకూలింది. ఇది అత్యంత భారీ ప్రమాదం. 168 మంది ప్రవాస భారతీయులు ఉన్న ఈ విమానం దుబాయ్ నుంచి మంగళూరుకు వచ్చింది. సకాలంలో రన్‌వేపై ఆగలేకపోయింది. రన్‌వే దాటి లోయలోకి దూసుకెళ్లింది. మంటలు చెలరేగడంతో 158 మంది మృతి చెందారు. విమానంలో ఉన్నవారిలో 8 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు.

1998 జులైలో అలయన్స్ ఎయిర్ ఫ్లైట్ బోయింగ్ 737-218 విమానం బీహార్‌లోని పాట్నా విమానాశ్రయంలో ల్యాండింగ్ సమయంలో అదుపు తప్పింది. జనాలు ఉన్న ప్రాంతంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 55 మంది ప్రయాణికులు మరణించగా.. మరో ఐదుగురు స్థానికులు ప్రాణాలు కోల్పోయారు.

1906 హర్యానాలో మరో ఘోర ప్రమాదం జరిగింది. సౌదీ అరేబియా ఎయిర్‌లైన్స్ విమానం 763, కజికిస్థాన్ ఎయిర్‌లైన్స్ విమానం 1907 ఢీకొన్నాయి. సమాచారం లోపం కారణం ఈ ప్రమాదం జరిగింది. రెండు విమానాల్లో ఉన్న 340కి పైగా మంది ప్రయాణికులు, సిబ్బంది మరణించారు.

1993 ఏప్రిల్లో మహారాష్ట్రలోని ఔరంగాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరిన ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం టేకాఫ్ సమయంలో ప్రమాదానికి గురైంది. రన్‌వై పైకి వచ్చిన ట్రక్కును ఢీకొట్టింది. దీంతో విమానంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 118 మంది ప్రయాణికులు, 55 మంది సిబ్బంది (గ్రౌండ్ సిబ్బందితో కలిపి) ప్రాణాలు కోల్పోయారు.

1990 ఫిబ్రవరిలో బెంగళూరు విమానాశ్రయంలో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం 605 కుప్పకూలింది. నాడు ఈ ప్రమాదంలో 146 ప్రమాణికులు, 92 మంది సిబ్బంది చనిపోయారు.

## మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్
## రూ.కోటి చొప్పున పరిహారం



న్యూఢిల్లీ: అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన పై ఎయిరిండియా యాజమాన్యమైన టాటా గ్రూప్ స్పందించింది. మరణించిన వ్యక్తుల కుటుంబాలకు పరిహారం ప్రకటించింది. కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియాగా అందించనున్నట్లు వెల్లడించింది. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా తామే భరిస్తామని తెలిపింది. ఈ మేరకు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎయిరిండియా ప్రమాద ఘటన మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ఆ బాధను వ్యక్తపరచడానికి మాటలు కూడా రావడం లేదు. ప్రమాదంలో ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి టాటా గ్రూప్ తరపున రూ.కోటి అందజేయనున్నాం. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా మేమే భరిస్తాం. వారి సంరక్షణ బాధ్యత కూడా మాదే. విమానం కూలడంతో శిథిలమైన బీజే మెడికల్ హాస్టల్ నిర్మాణానికి మా వంతుగా తోడ్పాటు అందిస్తామని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్ బెల్ విల్సన్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు.

**హృదయవిదారకం: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్**

లండన్ బయల్దేరిన విమానం ప్రమాదానికి గురైన ఘటనపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయని విచారం చెందారు. పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు.

అహ్మదాబాద్ లో చోటుచేసుకున్న ఘటన మాటలకందని పెను విషాదమని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ ఘటనలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొంది. మృతుల్లో ఎక్కువ మంది విదేశీయులు ఉన్నారని, ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్ ధీర్ జైస్వాల్ తెలిపారు.

## మేడే కాల్ చేసిన క్షణాల్లోనే..



అహ్మదాబాద్: ఆపదలో ఉన్నాం..తక్షణ సాయం అవసరం.. అని పైలెట్ నుంచి వచ్చిన సమాచారం వచ్చిన క్షణాల్లోనే విమానం కుప్పకూలింది. కనీసం పైలెట్ ఇచ్చిన సందేశంపై స్పందించే సమయం కూడా లేకపోయింది. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిరిండియా ఏఐ-171 విమానం రన్‌వే 23 నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు విమానం టేకాప్ కాగా... కొన్ని క్షణాల్లోనే కుప్పకూలిపోయింది. ఆ సమయంలో పైలట్ల నుంచి ఏటీసీకి మేడే కాల్ (డిస్ట్రెస్ కాల్) వచ్చినట్లు పౌర విమానయానశాఖ వర్గాలు వెల్లడించాయి. తిరిగి ఏటీసీ పైలట్లను సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందన లేదని తెలిపాయి. అనంతరం కొన్ని సెకన్లలోనే విమానాశ్రయానికి సమీపంలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. అప్పటికే విమానం జనావాసాలపై కుప్పకూలింది.

**మేడే కాల్ అంటే..**

మేడే కాల్ అనేది డిస్ట్రెస్ కాల్. అత్యవసర ప్రమాద పరిస్థితిని ఎదుర్కొంటున్నామనే విషయాన్ని రేడియో కమ్యూనికేషన్ ద్వారా సమీపంలోని ఏటీసీకి తెలియజేయడం కోసం దీన్ని వాడతారు. ఆపదలో ఉన్నామని, తక్షణ సాయం అవసరమని విజ్ఞప్తి చేయడం. ఎమర్జెన్సీ సమయాల్లో 'మేడే' అనే పదాన్ని పైలట్లు మూడుసార్లు చెబుతారని సమాచారం. ఇది ఫ్రెంచ్ పదం మైడెర్ నుంచి వచ్చిందని, సాయం చేయండి' అని దీని అర్థం. విమానాలు, నౌకల్లోనూ మేడే కాల్‌ను వాడతారు.

# రష్యా డ్రోన్లు కూలిస్తే.. నెలకు రూ.2లక్షలు

### ఉక్రెయిన్ బంపర్ ఆఫర్



ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్లతో భీకర దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ ప్రభుత్వం ఒక కొత్త స్వచ్ఛంద కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. మాస్కో నుంచి వస్తున్న డ్రోన్లను కూల్చడానికి సైన్యం ప్రమేయం లేకుండా వాలంటీర్లను ఉపయోగించుకునేలా ప్రణాళికలు చేసింది. ఇందుకుగాను వారికి కొంత నగదును అందించేందుకు సిద్ధమయ్యారు. ఈ వివరాలను అక్కడి మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

రష్యానుంచి దూసుకొచ్చే డ్రోన్లను అడ్డుకునే పౌరులకు నెలకు రూ.2.2 లక్షలు అందిస్తామని ఉక్రెయిన్ ప్రకటించింది. రక్షణ మంత్రిత్వశాఖ ప్రతిపా దించిన కార్యక్రమానికి మంత్రివర్గ ఆమోదం లభించింది. ప్రభుత్వ ప్రతినిధి తారస్ మెల్నిచుక్ ఈ విషయాన్ని ప్రకటించారు. స్థానిక బడ్జెట్‌నుంచి ఈ చెల్లింపులు జరుగుతాయని, మార్షల్ లా ఉండే రెండేళ్ల వరకు ఈ పథకం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ డ్రోన్ రక్షణ కార్యక్రమానికి సంబంధించి శిక్షణ పొందిన వాలంటీర్లను, డ్రోన్ ఆపరేటింగ్ నైపుణ్యాలు కలిగిన పారామిలిటరీ సభ్యులను నియమించనుంది. వారు మానవరహిత విమానాలు, ఆయుధాలువంటి వాటిని ఉపయోగించి శత్రుదేశం నుంచి వస్తు న్న డ్రోన్లను గుర్తించి, నేలకూల్చాల్సి ఉంటుంది. దీనివల్ల రష్యానుంచి వచ్చే ముప్పును సమర్థమంతంగా ఎదుర్కోగలమని ఉక్రెయిన్ ప్రభుత్వం భావిస్తుంది.

రష్యా- ఉక్రెయిన్ల మధ్య జరుగుతున్న యుద్ధంలో డ్రోన్ వ్యూహాలు కీలకంగా మారాయి. నిఘా, వైమానిక రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసేందు కు వీటిని ఉపయోగిస్తున్నారు. ఉక్రెయిన్ విద్యుత్ వ్యవస్థలను, అక్కడి ప్రజల మౌలిక సదుపాయాలకు ఆటంకం కలిగించేందుకు ఇరాన్‌కు చెందిన షహీద్ డ్రోన్లను రష్యా పెద్ద మొత్తంలో మోహరించినట్టు తెలుస్తోంది. కాగా.. ఉక్రెయిన్ కూడా తన డ్రోన్ వ్యవస్థను భారీగా విస్తరిస్తుంది. ఇటీవల 'స్పైడర్ వెబ్' పేరుతో రష్యాపై కీవ్ భారీస్థాయిలో దాడులు చేసిన సంగతి తెలిసిందే.

# మైత్రి పునరుద్ధరణకు మహదావకాశం

### *భారత్‌తో బంధంపై కెనడా ప్రభుత్వం*



టొరంటో: అంతర్జాతీయ వాణిజ్యరంగంలో వైవిధ్యంగా ముందుకువెళ్తున్న భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరముందని కెనడా ప్రభుత్వం స్పష్టం చేసింది. వివిధ సుంకాలు విధించి విసిగిస్తున్న అమెరికాతో వాణిజ్య సంబంధాలను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో.. భారత్‌తో చర్చలు జరపాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది. వచ్చేవారం అల్బెర్టా వేదికగా జరగనున్న జీ7 సమావేశాలకు భారత ప్రధాని మోదీని ఆహ్వానించడంపై అక్కడి ప్రతిపక్షాలు విమర్శిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రభుత్వం ఈమేరకు స్పందించింది. ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించడానికి జీ7 ముఖ్యమైన వేదికని కెనడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి మనీందర్ సంధూ వ్యాఖ్యానించారు. "కెనడా ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించేందుకు జీ7 ముఖ్యమైన వేదిక. పరస్పర ఆర్థిక సహకారం, జాతి భద్రతకు సంబంధించిన అంశాల గురించి విపులంగా చర్చించేందుకు అవకాశం ఉంటుంది. కొంతమంది నాయకులను ఆహ్వానించడంపై స్థానిక నేతలనుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ, ఈ ఆర్థిక సంక్షోభ సమయంలో పరస్పరం సహకరించుకోవాలి. మన సమస్యలు కొన్నింటిని పరిష్కరించుకోగలగాలి. విమర్శలకు పదును పెడుతున్న నాయకులు ఈ విషయాన్ని గుర్తిస్తారని భావిస్తున్నాను" అని మనీందర్ మీడియావద్ద వ్యాఖ్యానించారు. జీ7 సదస్సులో ప్రధానంగా జాతి భద్రత, విదేశీ జోక్యం అంశాలపై చర్చించబోతున్నట్టు ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే స్పష్టం చేశారన్న ఆయన.. పరస్పర ఆర్థిక సహకారంపైనా సదస్సులో చర్చించబోతున్నట్టు తెలిపారు. మరోవైపు కెనడాగడ్డపై హింసకు తావులేదని మనీందర్ పునరుద్ఘాటించారు. భారత్‌తో దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్నా, ముఖాముఖి మాట్లాడాలన్నా జీ7 సదస్సు చక్కని వేదికని పేర్కొన్నారు.

## యూకేలో యూనస్‌కు చేదు అనుభవం

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ప్రస్తుతం యూకేలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో ఆయనకు ఓ చేదు అనుభవం ఎదురైంది. యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో భేటీ కావాలని ప్రయత్నించిన యూనస్‌కు నిరాశే ఎదురైంది. అసలేం జరిగిందంటే.. ఈనెల 13 వరకు యూనస్ యూకేలో పర్యటించనున్నారు. ఈసందర్భంగా స్టార్మర్‌తో భేటీ అయ్యేందుకు ప్రయత్నించారు. సమావేశం కోరుతూ అక్కడి ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు. అయితే, బంగ్లాధినేతతో భేటీకి స్టార్మర్ విముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇక, బ్రిటన్ రాజు ఛార్లెస్-3తో కూడా సమావేశమయ్యేందుకు యూనస్ ప్రయత్నించినప్పటికీ అదీ సాధ్యపడలేదు. 'బంగ్లాలోని గత పాలకులు దోచుకున్న సొమ్మును విదేశాలకు మళ్లించారు. అందులో ఎక్కువ భాగం యూకేకు వచ్చింది. దీన్ని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తిరిగి తీసుకోవడంలో సాయం చేయడం యూకే నైతిక బాధ్యత అని యూనస్ ఓ కార్యక్రమంలో పేర్కొన్నారు. తనకు స్టార్మర్తో ప్రత్యక్ష చర్చలు జరగలేదని, అయితే, తమ ప్రయత్నాలకు స్టార్మర్ కచ్చితంగా మద్దతిస్తారనే నమ్మకం ఉందన్నారు. కాగా.. వచ్చే ఏడాదిలో బంగ్లాదేశ్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో భాగం కావాలనే ఉద్దేశం, ఆసక్తి తనకు లేదని యూనస్ తెలిపారు. గతేడాది బంగ్లాదేశ్‌లో అల్లర్లు చెలరేగడంతో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె దేశం విడిచి భారత్‌కు వచ్చేశారు. తర్వాత సైన్యం మద్దతుతో మహమ్మద్ యూనస్ ప్రధాన సలహాదారుగా తాత్కాలిక ప్రభుత్వం అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే.

## 55 దేశాలకు చైనా ఆఫర్

### 240 గంటల వీసారహిత ప్రయాణం

తమ దేశంలో పర్యాటక రంగానికి మరింత ఊతమిచ్చేందుకు చైనా ఓ కీలక నిర్ణయం తీసుకొంది. 55 దేశాలకు చెందిన ప్రజలు 240 గంటలపాటు వీసా లేకుండానే తమ దేశంలో ప్రయాణించే అవకాశం కల్పించింది. బీజింగ్ ప్రకటించిన దేశాల జాబితాలో ఇండోనేషియా, రష్యా, యూకేవంటివి ఉన్నాయి. ఈ పాలసీతో చైనాలో ఆయా దేశాల ప్రజలు స్వల్పకాలిక పర్యటనలను సౌకర్యవంతంగా చేసుకోవచ్చు. ఈ విషయాన్ని షిన్హువా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ మార్పు గురువారంనుంచే అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఈ పథకం చైనాకు వచ్చేవారి వద్ద ధ్రువీకరించిన తేదీలతో ఇతర దేశాలకు వెళ్లే ఇంటర్‌లైన్ టికెట్లు, అంతర్జాతీయ ప్రయాణాలకు సంబంధించి పత్రాలు తప్పనిసరిగా ఉండాలి. వీరు దేశంలోని 24 ప్రావిన్స్‌లోని 60 ఓపెన్ పోర్టుల ద్వారా చైనాలో ప్రవేశించవచ్చు. బీజింగ్, షాంఘైవంటి ప్రదేశాలను సందర్శించవచ్చు. వీరు పర్యాటక స్థలాల సందర్శన, ఫ్యామిలీ విజిట్స్ వంటివి చేయవచ్చు. కానీ, విద్య, పని, న్యూస్ రిపోర్టింగ్ వంటివి చేయాలంటే మాత్రం సరైన వీసాతో ముందుగా అనుమతులు తప్పనిసరి.

# పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు

### *అమెరికాను హెచ్చరించిన ఇరాన్*



పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకొంటున్నాయి. ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ పూర్తిగా సిద్ధమైందని అమెరికా అధికారులు సీబీఎస్ న్యూస్‌కు వెల్లడించారు. ఈక్రమంలో ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడి చేయొచ్చని వారు పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ కూడా కెన్నడీ సెంటర్లో మాట్లాడుతూ పశ్చిమాసియాలో పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. మరోవైపు ఆరో రౌండ్ అణుచర్చల కోసం ట్రంప్ ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ ఇరాన్ ప్రతినిధులతో సమావేశమయ్యేందుకు సిద్ధమవుతున్నారు. ఇరాన్‌తో అమెరికా ఒప్పందం చేసుకోవడంపై ఇజ్రాయెల్ ప్రధాని విముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**ట్రంప్ ఆగమన్నా..**

ఈ పరిణామాలకు ముందే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఓ సలహా ఇచ్చారు. గాజాలో యుద్ధాన్ని ఆపాలని కోరినట్లు సీఎన్‌ఎన్ పేర్కొంది. వీరిద్దరి మధ్య సోమవారం ఫోన్‌కాల్ సంభాషణ జరిగింది. ఈసందర్భంగా ఇరాన్‌పై దాడి గురించి బహిరంగంగా మాట్లాడటం ఆపాలని, దాడుల ప్లాన్ పక్కన పెట్టాలని ట్రంప్ కోరారు. దీనికి బదులుగా నెతన్యాహు మాత్రం ఇరాన్‌కు ఒప్పందం చేసుకొనే ఉద్దేశమే లేదని పేర్కొన్నారు. ఇరువురు నేతల మధ్య ఇటీవల దూరం పెరిగిన విషయం తెలిసిందే. ట్రంప్ పశ్చిమాసియా పర్యటన సందర్భంగా ఇజ్రాయెల్‌కు ప్రాధాన్యం ఇవ్వలేదు. అణు చర్చలు కుప్పకూలగానే ఇజ్రాయెల్ దాడి చేయొచ్చని గత నెల యాక్సియోస్ సంచలన కథనం వెలువరించింది. అప్పుడు ట్రంప్ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభిస్తుందని నెతన్యాహు భావిస్తున్నట్లు పేర్కొంది.

**అమెరికా జాగ్రత్త..!**

మరోవైపు ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నసీర్ జాదా స్పందిస్తూ.. ఒకవేళ చర్చలు విఫలమైనవేళ మాపై దాడులు జరిగితే మాత్రం.. విదేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తామని హెచ్చరించారు. మరోవైపు ఇరాన్ ప్రభుత్వ అధికారిక ఎక్స్ అకౌంట్‌గా భావిస్తున్న దానిలో 'మేము సిద్ధంగా ఉన్నాం' అంటూ పోస్ట్ చేశారు.

ఈక్రమంలో ట్రంప్ ఇరాక్‌లో ఉన్న దౌత్య సిబ్బంది, సైనిక కుటుంబాలు వెనక్కి రావాలని ప్రకటించారు. యూకే మారిటైమ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ బుధవారం నౌకలకు హెచ్చరికలు జారీ చేసింది. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి, ఒమన్ తీరంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ప్రపంచ చమురు వాణిజ్యానికి ఈ మార్గం అత్యంత కీలకం.

**మాజీ సీఐఏ విశ్లేషకుడికి జైలు..**

ఇరాన్‌పై దాడి చేయడానికి ఇజ్రాయెల్ సిద్ధం చేసుకొన్న రహస్య ప్రణాళికను లీక్ చేసిన మాజీ సీఐఏ విశ్లేషకుడు ఆసీఫ్ రహమాన్‌కు అమెరికా న్యాయస్థానం 37 నెలల జైలు శిక్షను విధించింది. 2016నుంచి సీఐఏలో పనిచేస్తున్న రహ్మాన్ 2024లో ఈ లీకుకు పాల్పడ్డాడు.



## 15న సీఎంతో చిత్ర పరిశ్రమ భేటీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన సినీ ప్రముఖులు సమావేశం కానున్నారు. ఈనెల 15న సాయంత్రం 4 గంటలకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సమావేశం జరగనుంది. సినీ పరిశ్రమ అభివృద్ధి, తాజా పరిణామాలపై సినీ ప్రముఖులు సీఎంతో చర్చించనున్నారు. ఇదే విషయమై ఇప్పటికే సినీరంగ ప్రముఖులంతా కలిసి రావాలని సీఎం సూచించారు. సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం హాజరయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## వారియర్‌గా గోపీచంద్



టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ గత ఏడాది విశ్వం సినిమాతో క్లీన్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు –ఘాజీ, అంతరిక్షంలాంటి వినూత్న సినిమాలు తెరకెక్కించి మంచి పేరు తెచ్చుకున్న టాలెంటెడ్ దర్శకుడు సంకల్ప్‌రెడ్డి కాంబినేషన్‌లో ఓ భారీ హిస్టారికల్ డ్రామా చేస్తున్నాడు. ఈ చిత్రం నుంచి మేకర్స్ లేటెస్ట్‌గా గోపీచంద్ పుట్టినరోజు కానుకగా ఫస్ట్ లుక్, గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్‌లో గోపీచంద్ డైనమిక్ వారియర్ లుక్‌లో కనిపిస్తుండగా.. గ్లింప్స్ కూడా బాగుంది. సింపుల్ విజువల్స్‌తోనే మంచి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో వచ్చిన గ్లింప్స్ ఆసక్తి రేకెత్తించింది. భారతదేశ చరిత్రలో మర్చిపోయిన అధ్యాయాన్ని ఆధారంగా చేసుకొని ఈ భారీ సినిమాని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ తెరకెక్కిస్తోంది. సినిమాపై మరిన్ని డీటెయిల్స్ ముందు ముందు రానున్నాయి.

## బ్లో అప్




## సీనియర్ నిర్మాత మహేంద్ర కన్నుమూత

సీనియర్ నిర్మాత, ఏఏ ఆర్ట్స్ అధినేత కావూరి మహేంద్ర (79) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు తుది శ్వాస విడిచారు. ఈరోజు మధ్యాహ్నం గుంటూరులో మహేంద్ర అంత్యక్రియలు జరగనున్నాయి. 1946లో జన్మించిన మహేంద్ర ప్రొడక్షన్ కంట్రోలర్‌గా పలు చిత్రాలకు సేవలు అందించారు. దర్శకత్వంలో శిక్షణపొంది నిర్మాతగా మారారు.

50కి పైగా సినిమాలు నిర్మించారు. గీతా ఆర్ట్స్ పిక్చర్స్, ఏఏ ఆర్ట్స్ బ్యానర్లపై చిత్రాలు నిర్మించారు. సినీ పరిశ్రమ హైదరాబాద్ వచ్చాక ఏఏ ఆర్ట్స్ బ్యానర్‌లో శ్రీహరిని హీరోగా పరిచయం చేశారు. 1977లో 'ప్రేమించి పెళ్ళి చేసుకో'తో నిర్మాతగా మారిన మహేంద్ర 'ఏది పుణ్యం? ఏది పాపం?', 'ఆరని మంటలు', 'తోడుదొంగలు', 'బందిపోటు రుద్రమ్మ', 'ఎదురులేని మొనగాడు', 'ధాకూరాణి', 'ప్రచండ భైరవి', 'కనకదుర్గ వ్రత మహత్యం' తదితర చిత్రాలు నిర్మించారు. నటుడు, నిర్మాత మాదాల రవికి మహేంద్ర మామయ్య అవుతారు. దర్శకుడు గోపీచంద్ మలినేనిని ఇండస్ట్రీకి పరిచయం చేసింది కూడా ఆయనే.

## క్షేమంగానే ఉన్నాం..



'ది ఇండియా హౌస్' సెట్లో జరిగిన ప్రమాదంపై హీరో నిఖిల్ స్పందించారు. తామంతా క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. "ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు కొన్నిసార్లు రిస్కులు తప్పవు. అలాంటి సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. సిబ్బంది తీసుకున్న జాగ్రత్తల కారణంగా మేం పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డాం. కానీ, ఖరీదైన పరికరాలను కోల్పోయాం. దేవుడి దయవల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు" అన్నారు. నిఖిల్ నటిస్తోన్న 'ది ఇండియా హౌస్' సెట్లో బుధవారం రాత్రి ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. శంషాబాద్ సమీపంలో వేసిన సెట్లో ఘటన చోటుచేసుకుంది. సముద్రం సీన్స్ తీసేందుకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ పగిలిపోవడంతో ఒక్కసారిగా సెట్లోకి నీళ్లు ముంచెత్తాయి. దీంతో పలువురు సిబ్బందికి స్వల్ప గాయా లయ్యాయి. వారికి ప్రాథమిక చికిత్స అందించారు. సామగ్రి నీటిలో తడిచిపోయింది. 'ది ఇండియా హౌస్' రామ్‌చరణ్ సమర్పణలో రానుంది. రామ్ వంశీకృష్ణ తెరకెక్కిస్తున్న సినిమాని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్,వి మెగా పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తు న్నాయి. సయీ మంజ్రేకర్ కథా నాయిక. అనుపమ్ ఖేర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. 1905 నేపథ్యంలో ప్రేమ, విప్లవం అంశాలతో నిండివున్న ఆసక్తికర కథాంశంతో రూపొందుతోంది.

## మసూరీలో చిరు షూటింగ్

అగ్ర నటుడు చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా వేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. బుధవారం మసూరీలో రెండో షెడ్యూల్ చిత్రీకరణ మొదలైంది. అందమైన హిల్ స్టేషన్లో చిరంజీవి, నయనతారతోపాటు ఇతర ప్రధాన తారాగణంపై పది రోజులపాటు కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు సినీవర్గాలు తెలిపాయి. చిరంజీవి 157వ సినిమా ఇది. ఆయన సరసన నయనతార కథానాయికగా నటిస్తు న్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత ఈ కలయికలో రూపొం దుతున్న మూడో చిత్రమిది. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. "90వ దశకంలో చిరంజీవిని, అప్పటి ఆయన కామెడీ టైమింగ్‌ని గుర్తు చేస్తూ రూపొందిస్తున్న చిత్రమిది. అభిమానులకు ఈ సినిమా మరింత ఆనందం పంచుతుంది. ప్రస్తుతం వినోదాత్మక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నామ"ని సినీవర్గాలు తెలిపాయి. వచ్చే సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాకి సంగీతం భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం సమీర్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైన్ ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు తమ్మిరాజు సమకూరుస్తున్నారు.

## మరో ఓటీటీలోకి 'ఆ ఒక్కటీ అడక్కు'



అల్లరి నరేశ్ హీరోగా నటించిన వినోదాత్మక చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. గతేడాది విడుదలైన సినిమా ఇప్పుడు మరో ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోన్న సినిమా నేటినుంచి ఈటీవీ విన్‌లోనూ అందు బాటులోకి వచ్చింది. ఈ చిత్రంతో మల్లి అంకం దర్శకుడిగా పరిచయ మయ్యారు. ఫరియా అబ్దుల్లా హీరో యిన్‌గా నటించగా.. జెమీ లివర్, వెన్నెల కిషోర్, రితూ చౌదరి, అరియా నా తదితరులు కీలకపాత్రలు పోషించారు..

కథేంటంటే: గణ అలియాస్ గణపతి (అల్లరి నరేష్) ప్రభుత్వోద్యోగి. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో పని చేస్తుంటా డు. తన చేతులమీదుగా వందల వివా హాలు జరిపించిన అతడికి మూడు పదుల వయసు దాటినా పెళ్లి కాదు. తనకంటే ముందు.. తమ్ముడి (రవి కృష్ణ)కి మేనమామ కూతురు (జెమీ లివర్)ను ఇచ్చి పెళ్లి జరిపి స్తాడు. ఇంట్లో వాళ్లంతా గణ కోసం ఎన్నో సంబంధాలు చూస్తారు. అతడి వయసు ఎక్కువనో.. తమ్ముడికి ముందు పెళ్లి అయిందనో రకరకాల కారణాలు చెప్పి పిల్లను ఇవ్వడానికి నిరాకరిస్తుంటారు. దీంతో చేసేదేమీ లేక ఆఖరి ప్రయత్నంగా హ్యాపీ మ్యాట్రిమోనీలో ప్లాటినం సభ్యుడిగా చేరతాడు. అక్కడ పరిచయమైన సిద్ధి (ఫరియా అబ్దుల్లా)పై మనసు పారేసుకుంటాడు. అదే మ్యాట్రిమోనీలో తన పేరు నమోదు చేసుకొని అబ్బాయిల దగ్గర డబ్బులు కొట్టేసే ఖిలాడీ లేడీ అంటూ వార్తల్లోకి ఎక్కుతుంది సిద్ధి. మరి ఆ తర్వాత ఏమైంది? అన్నది మిగతా కథ

## జాతిరత్నాలు సినిమా స్ఫూర్తితోనే...



ప్రియదర్శి, సోషల్మీడియా ఇన్ఫ్లుయెన్సర్ నిహారిక ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'మిత్రమండలి'. ఈ సినిమా టీజర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. ఇందులో పాల్గొన్న నిర్మాత బన్నీ వాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన ప్రయాణంలో భాగమైన నిర్మాత అల్లు అరవింద్‌కు ధన్యవాదాలు చెప్పారు. "మిత్రమండలి'.. నలుగురు కుర్రాళ్లు కూర్చొని సరదాగా మాట్లాడుకుంటే ఎలా ఉంటుందో అలా ఉంటుందీ చిత్రం. నేను ఇలాంటి చిత్రాలు నిర్మించడానికి స్ఫూర్తి 'జాతి రత్నాలు'. ఈ సినిమా కోసం యువ బృందం ఎంతోశ్రమించి వర్క్ చేసింది. మేము వారికి సపోర్ట్ చేశాం. సినిమాలో ప్రతిఒక్కరూ అద్భుతంగా వర్క్ చేశారు. సత్య –వెన్నెల కిషోర్ ట్రాక్ చక్కగా కుదిరింది. ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వుకుంటారు. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్ ప్రకటిస్తాం. ఈ సందర్భంగా అల్లు అరవింద్, జాతిరత్నాలు దర్శకుడు అనుదీపు ధన్యవాదాలు చెబుతున్నా.

నా జీవితంలో తల్లిదండ్రులకంటే ఎక్కువ సమయం అల్లు అరవింద్‌తోనే స్పెండ్ చేశా. మా ఇంట్లోకంటే ఎక్కువ రోజులు ఆయన ఇంట్లోనే ఉన్నా. ఆయన్ని చూస్తుంటే మాకొక గాడ్ ఫాదర్ అనే ఫీలింగ్ వస్తుంది. మాకెంతో సపోర్ట్ ఇచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు. ఆయన ఇచ్చిన క్రమశిక్షణ వల్లే మేము ఈస్థాయికి వచ్చాం" అని బన్నీ వాస్ తెలిపారు. 'టీజర్‌లోని సన్నివేశాలను ఉద్దేశించి మీ జీవితంలో ఇలాంటి ప్రేమకథలు ఏమైనా ఉన్నాయా? అని యాంకర్ ప్రశ్నించగా.."సుమారు 19 ఏళ్ల వయసులో నేను అరవింద్‌గారి వద్దకు వచ్చా. అప్పటి నుంచి బన్నీ దగ్గర నన్ను పెట్టారు. నా జీవితం మొత్తం వారి వద్దే గడిచిపోయింది. నా జీవితంలో లవ్ పార్ట్ ఏదైనా మిస్ అయిందంటే దానికి వందశాతం కారణం అల్లు అరవింద్, బన్నీనే" అని ఆయన నవ్వులు పూయించారు.

ఇదే కార్యక్రమంలో పాల్గొన్న అల్లు అరవింద్ మాట్లాడుతూ.. "నేను ఎక్కువ శాతం యువ టాలెంట్తో టైమ్ స్పెండ్ చేస్తుంటా. అదే నా బలం. కథ తెలియకుండానే బన్నీ వాస్ నిర్మించిన ఈసినిమా చూసేందుకు సిద్ధంగా ఉన్నాను. ఇన్స్టాలో నాకొక ఫేక్ ఐడీ ఉంది. అందరినీ ఫాలో అవుతుంటా(నవ్వులు). సోషల్మీడియాలో నెటిజన్లు పెట్టే కామెంట్స్ చూడలేం. చదవలేం. అందుకునే నేనొక అకౌంట్ క్రియేట్ చేసుకున్నా. ఆ విధంగా అందరినీ ఫాలో అవుతుంటా. నిన్ను (నిహారిక) కూడా ఫాలో అవుతుంటా. నీకు మంచి భవిష్యత్తు ఉంది" అని చెప్పారు.